మహిళలకు న్యాయం



యువహో..

మహా శక్తి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500, ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లల్లో రూ.90వేలు జమ చేస్తామని అన్నారు. తల్లికి వందనం ద్వారా రూ.15వేలు చొప్పున ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తామని అన్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని అన్నారు. యానిమేటర్లకు న్యాయం చేస్తామన్నారు. జాబ్ రావాలంటే బాబు రావాలని, బాబు రావాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

బాబుతోనే న్యాయం..



చంద్రబాబుతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారు. అందుకే టీడీపీకి సంపూర్ణంగా మద్దతునిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఇతర వర్గాలకు అందాల్సిన సంక్షేమ ఫలాలను సీఎం జగన్ దూరం చేశారు. రూ.13 లక్షల కోట్లు అప్పు తెచ్చి.. పుట్టబోయే బిడ్డపైన కూడా అప్పు మోపారు. జగన్ అరాచక పాలను చరమగీతం పాడేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారు. **- అంబికా లక్ష్మీనారాయణ, కూటమి ఎంపీ అభ్యర్థి**

ఒక్క అవకాశం ఇవ్వండి..



అనంత వెంకటరామిడ్డి 40 ఏళ్లలో అర్బన్ ప్రజలకు చేసిందేమీ లేదు. ఎక్కడ చూసినా సమస్యలే. డంపింగ్ యార్డులో అవినీతి జరిగిందని వైసీపీ నాయకులే నిలదీశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. ఇప్పటికీ అబద్ధాలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు నాకు ఒక్కసారి అవకాశం ఇస్తే.. చంద్రబాబు సహకారంతో అనంతను అభివృద్ధి చేస్తాను. **- దగ్గుబాటి ప్రసాద్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి**



సప్తగిరి సర్కిల్‌లో జనసందోహం



ప్రసంగిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు

- 13న జగన్ పార్టీని తరిమేయండి
- 25కు 25 ఎంపీ స్థానాలు మనవే..
- 160 అసెంబ్లీ స్థానాల్లో గెలుపు మనదే..
- ఓటుతో కూటమిని ఆదరించండి
- ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

ఫ్యాన్‌కు ఉరి వేయండి..!

అనంతపురం, మే 5(ఆంధ్రజ్యోతి): 'హలో అనంతపూర్... బైబై వైసీపీ. హలో ఏపీ.. బై బై జగన్.. ఇదే మనందరి నినాదం కావాలి. ఈ నెల 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్‌కు ఉరివేయండి. జగన్ పార్టీని తరిమేయండి..' అని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గం కేంద్రంలోని సప్తగిరి సర్కిల్‌లో ఆదివారం రాత్రి ప్రజాగళం బహిరంగ సభకు చంద్రబాబు హాజరై ప్రసంగించారు. తెలుగు తమ్ముళ్ల కసి, జనసేన ఆవేశం, బీజేపీ అభిమానం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. ప్రజాగళం కోసం వచ్చిన తనకు అఖండ స్వాగతం పలికారని, అనంతపురం అదిరిపోయిందని అన్నారు. కూటమి అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రబాబుకు అర్బన్ జనం నీరాజనం పలికారు. మహిళలు హారతులు పట్టారు. ప్రజాగళం సభకు జనం పోటెత్తారు. ఈలలు, కేరింతలు, జిందాబాద్‌లతో సప్తగిరి సర్కిల్ మార్మోగింది.



జై తెలుగుదేశం...


ప్రతి ఎకరానికీ నీరు..

హంద్రీనీవా ఎన్టీఆర్ ఆలోచన అని, రాయలసీమ ఎడారిగా మారకుండా కృష్ణాజలాలను తీసుకొచ్చేందుకు సంకల్పించారని చంద్రబాబు గుర్తుచేశారు. ఆ తర్వాత హంద్రీనీవాను తాను పూర్తి చేశానని అన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేసి కియ పరిశ్రమను ఏర్పాటు చేశామని అన్నారు. కరువు సీమలో 12 లక్షల కార్లు తయారై ప్రపంచమంతా పరిగెత్తుతున్నాయంటే అది టీడీపీ ఘనత అని అన్నారు. ఐదేళ్లలో జగన్ ఒక్క పరిశ్రమైనా తెచ్చారా అని నిలదీశారు. జిల్లా నుంచి జాకీ పరిశ్రమను తరిమికొట్టారని అన్నారు. టీడీపీ హయాంలో 90 శాతం సబ్సిడీతో రైతులందరికీ డ్రిప్ పరికరాలు అందించామని అన్నారు. జిల్లాలో భూగర్భ జలాలు ఇంకిపోకుండా 10 లక్షల పంట కుంటలు తవ్వించామని అన్నారు. ఈ ఐదేళ్లలో చిన్న పనైనా జరిగిందా..? అని నిలదీశారు. అనంతలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశామని, అనంతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, అనేక పనులు చేశామని అన్నారు. 2019లో వైసీపీ రాయలసీమలో 49 సీట్లు గెలిచిందని, రాయలసీమకు జగన్ ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.12వేల కోట్లు ఖర్చుపెట్టామని అన్నారు. జగన్ ఐదేళ్లల్లో రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని అన్నారు. రాయలసీమ ద్రోహి జగన్ అన్నారు.



అభిమాన హారతి





దీని సంగతి చూడు చంద్రన్నా..

ముస్లింలకు అండ

ఎన్డీయే కూటమిలో ఉన్నప్పుడు ఏ ముస్లిం సోదరుడికైనా అన్యాయం జరిగిందా అని చంద్రబాబు ప్రశ్నించారు. రెండు ఉర్దూ యూనివర్శిటీలు, హజ్ హౌస్‌లు కట్టామని అన్నారు. రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు అమలు చేయడంతోపాటు ఇమాం, మౌజన్‌లకు గౌరవ వేతనం ఇచ్చామని అన్నారు. అధికారంలోకి రాగానే మక్కాకు వెళ్లేందుకు రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని, దుల్హన్, విదేశీ విద్య పథకాలను ప్రవేశ పెడతామని అన్నారు. ఇమాం, మౌజన్‌లకు రూ.5 వేలు, రూ.10 వేలు గౌరవ వేతనం ఇస్తామని అన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లను కాపాడే బాధ్యత తమదని అన్నారు. నూర్ బాషాలకు రూ.100 కోట్లతో ఓ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఎయిర్ కార్గో తెస్తాం..

జిల్లాకు ఎయిర్ కార్గో తీసుకొస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పుట్టపర్తిని కేంద్రంగా చేసుకొని విదేశాలకు మీరు పండించిన పంటను ఎగుమతి చేయిస్తామని అన్నారు. రైతును రాజును చేస్తామని అన్నారు. వైసీపీలో సామాజిక న్యాయం నేతిబీర చందమని, తాము రెండు ఎంపీ సీట్లను బీసీలకు ఇచ్చామని అన్నారు. రాయలసీమలో సామాజిక న్యాయం చేశారా అని జగన్‌కు సవాల్ విసిరారు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని అన్నారు.

ఉద్యోగులు ఓటు వేయకుండా కుట్రలు..

ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసేందుకు వెళితే వారిని కూడా ఓటు వేయనివ్వడం లేదని చంద్రబాబు మండిపడ్డారు. ఉద్యోగులను క్యూలో నిలబెడుతున్నారని, ఇదా పరిపాలన.. అని ప్రశ్నించారు. ఈ పాలనకు చెదలు పట్టింది.. దెయ్యం పట్టింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని వదిలిచేందుకు ఎన్డీయే మంత్రం కావాలని అన్నారు. తప్పు చేస్తే ఎవరినీ వదిలి పెట్టబోమని హెచ్చరించారు. టీడీపీ నాయకుడు జయరాంనాయుడుపై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేశారని, కొందరు అధికారులు టీడీపీ కూటమి నాయకులను చాలా హీనంగా చూస్తున్నారని, ఎవరినీ వదిలి పెట్టబోమని, అందరి పేర్లు ఎన్నికల కమిషన్‌కు పంపిస్తామని హెచ్చరించారు.

సమయం లేదు మిత్రమా..

సమయం లేదు మిత్రమా.. ఏ మాత్రం అశ్రద్ధ వహించకూడదు అని చంద్రబాబు అన్నారు. హలో అనంతపూర్.. బైబై వైసీపీ.. హలో ఏపీ.. బైబై జగన్ అని నినదించారు. కరువు జిల్లాను బాగు చేసేకునేందుకు సిద్ధమా..? వైసీపీని ఓడించేందుకు సిద్ధమా..? అందరూ చప్పట్లు కొట్టి సమర్థించాలని కోరారు. ప్రజలు మద్దతు పలికారు.

అనంత ఏం చేశారు..?

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారని, ఆయన తన తండ్రి విగ్రహం పెట్టుకోవడం తప్ప సాధించింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో మూడు నెలలో డంపింగ్ యార్డు తరలిస్తామని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేకపోయారని అన్నారు. అధికారంలోకి రాగానే అండర్ డ్రైనేజీ, ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని, అనంతను స్మార్ట్ సిటీగా తయారు చేస్తామని అన్నారు. అనంత చుట్టుపక్కల పరిశ్రమలు పెట్టి, నగరానికి అనుసంధానం చేస్తామని అన్నారు. బెంగళూరు నుంచి అనంత బార్డర్ వరకు పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తామని అన్నారు. అనంతను ఇండస్ట్రియల్ కారిడార్‌గా తయారు చేస్తామన్నారు. సెంట్రల్ పార్కును అభివృద్ధి చేస్తామని అన్నారు. ఉద్యోగులు గౌరవంగా ఉద్యోగం చేసే పరిస్థితి తీసుకొస్తామని అన్నారు. పీఆర్సీ, మధ్యంతర భృతి, టీఏలు, డీఏలు, పీఎఫ్ తదితర సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. పెండింగ్‌లోని రూ.20 వేలకోట్లు అందేలా చూస్తామని, ఒకటోతేదీనే వేతనాలు అందజేస్తామని అన్నారు.



కూటమికే జై కొట్టండి...

సారీ.. ఇక్కడ కాదు..!

వెరీ సారీ.. ఇక్కడ కూడా కాదు..!
ఓపీఓలకు చుక్కలు చూపుతున్న ఆర్వోలు
దరఖాస్తు చేసినచోట.. ఓటు హక్కు ఉన్నచోట పేర్లు లేవు
పోస్టల్ బ్యాలెట్ ఓటుకోసం ఉద్యోగులు, టీచర్ల తంటాలు

అనంతపురం విద్య, మే 5: పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కష్టాలు కొనసాగుతున్నాయి. ఓటు హక్కు దక్కాలంటే పోరాటం చేయాల్సి వస్తోంది. అదర్ పోలింగ్ ఆఫీసర్లు(ఓపీఓ) ఎక్కడ ఓటు వేయాలన్న దానిపై స్పష్టత ఇవ్వకపోవడంతో ఓపీఓ డ్యూటీ పడిన ఉద్యోగులు అయోమయానికి గురవుతున్నారు. తాము ఓటు ఎక్కడ వేయాలని ఆర్వోలను అడుగుతున్నా.. ఒకరిపై ఒకరు తోసేసుకుంటున్నారు. ఓటు వేసేందుకు సోమవారం వరకూ మాత్రమే గడువు ఉంది. అయినా ఆదివారం సాయంత్రం వరకూ వారికి క్లారిటీ ఇవ్వలేదు. ఉమ్మడి జిల్లావ్యాప్తగా వందలాది మంది ఉద్యోగులది ఇదే పరిస్థితి.

ఇక్కడా లేదు.. అక్కడా లేదు..

మడకశిర నియోజవకర్గంలో పనిచేసే ఓ ఉపాధ్యాయుడికి (ఓపీఓ) ఉరవకొండ నియోజకవర్గంలో ఓటు ఉంది. ఆయన ఫాం-12 మడకశిరలో అందజేశారు. ఓటు సోమవారం వేయాల్సి ఉండగా.. ఆదివారం ఉరవకొండలోని ఎన్నికల అధికారులను ఆరా తీశారు. ఉరవకొండ నియోజకవర్గంలో ఓటు లేదని ఆయనకు తెలిపారు. 'మీరు పనిచేస్తున్న నియోజకవర్గంలోనే ఫాం-12 ఇచ్చారు కాబట్టి.. అక్కడే అడగండి' అని ఉచిత సలహా ఇచ్చారు. దీంతో ఆయన మడకశిర నియోజకవర్గ ఎన్నికల అధికారులను అడిగారు. వారు కూడా ఇలాగే బదులిచ్చారు. 'లేదు లేదు. మీకు ఓటు ఎక్కడుందో అక్కడికే వెళ్లి ఓటు వేయండి' అని సలహా ఇచ్చారు. రెండు నియోజకవర్గాల్లో ఎన్నికల అధికారులు ఇలా చెప్పడంతో ఆ ఉపాధ్యాయుడు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వందలాది మంది ఓటర్లలో ఇదే తరహా అయోమయం నెలకొంది.

ఆర్వోల నిర్లక్ష్యం...?

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12ను అందజేశారు. వీటి పట్ల కొందరు ఆర్వోలు తీవ్ర నిర్లక్ష్యం వహించినట్లు కనిపిస్తోంది. ఓటు హక్కు ఉన్నచోట, దరఖాస్తు చేసిన చోట.. ఎక్కడా ఓటరు జాబితాలో పేర్లు కనిపించడం లేదని వందల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మండిపడుతున్నారు. ఓపీఓల ఓట్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. మొదట్లో ఓపీఓలు తమ ఓటు హక్కు ఉన్న ప్రాంతానికి వెళ్లి ఆరో తేదీలోగా ఓటు వేయాలని గడువు ఇచ్చారు. ఆ తరువాత 8వ తేదీ వరకూ గడువు పెంచారు. కొన్నిచోట్ల ఓపీఓలు ఎక్కడ ఓటు వేయాలనే స్పష్టత ఇవ్వడం లేదు. ఎన్నికల అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

ఏమీ మారలేదు..!

మూడోరోజూ గందరగోళం
పోస్టల్ ఓటరు జాబితాపై గోప్యం
డ్వామా వద్ద ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆందోళన

అనంతపురం టౌన్, మే 5: ఎన్నికల విధులకు వెళ్లే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు దక్కడం లేదు. సాధ్యమైనంతమేరకు ఓటింగ్‌కు వారిని దూరంగా పెట్టాలని చూస్తున్నారేమో అన్న అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. మూడో రోజు ఆదివారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై గందరగోళం కొనసాగింది. ఎన్నికల సిబ్బందికి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, అంతర్ జిల్లా ఓటర్లకు డ్వామా కార్యాలయంలోనూ పోలింగ్ కొనసాగించారు. డ్వామా కార్యాలయంలో పోలింగ్ అధికారులు ఓటర్ల జాబితాను బయట ప్రదర్శించలేదు, ఓటర్లకు చూపలేదు. దీంతో త్వరగా ఓటు వేసి వెళ్లాలని భావించినవారు.. తమ పేరు జాబితాలో ఉందో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. గంటల తరబడి వేచి చూసినా అధికారులు స్పందిచకపోవడంతో ఓపిక నశించి.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు 'ఉయ్ వాంట్ జస్టిస్' అని నినాదాలు చేశారు. దెబ్బకు పోలింగ్ అధికారులు దిగొచ్చి జాబితాను బయటకు ఇచ్చారు.

వైసీపీకి పరోక్ష మద్దతు

ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారులు పరోక్షంగా వైసీపీకి సహకరించారు. అభ్యర్థులకు పోస్టల్ ఓటర్ల జాబితాను ముందుగా ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోలేదు. టీడీపీ అభ్యర్థి తరఫున అడిగితే కామన్‌గా తయారు చేసిన జాబితాను ఇచ్చారు. దీంతో పేర్లు చూడడానికి టీడీపీ వారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదే వైసీపీ వారికి మాత్రం సీరియల్ నరంబర్లతో కూడిన ఓటరు జాబితా ఇచ్చారు. ఓటింగ్‌లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో వస్తుండటంతో.. చాలామంది ఓట్లను చెల్లనివ్వకుండా కుట్రలు చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆరోపించారు. గెజిటెడ్ అధికారి సంతకం లేకుండానే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయిస్తున్నారని వాపోయారు.

మరో అవకాశంపై హర్షం

అనంతపురం, గుంతకల్లు, ఉరవకొండ, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల పరిధిలో ఫారం-12 సమర్పించినా.. చాలామంది పేర్లు పోస్టల్ ఓటర్ల జాబితాలో కనిపించలేదు. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఎన్నికల కమిషన్‌కు సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా స్పందించారు. ఎన్నికల విధులకు నియమించిన ప్రతి ఒక్కరూ ఓటు వినియోగించుకునేలా మరో అవకావం కల్పించారు. ఫెసిలిటీ సెంటర్‌కు ఎన్నికల డ్యూటీ ఆర్డర్, ఫారం-12, ఓటరు ఐడీకార్డు తీసికెళ్లి ఓటు వేయవచ్చని ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటుకోసం వేచి చూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

పోస్టల్ బ్యాలెట్‌కు మరో అవకాశం

అనంతపురం విద్య, మే 5: పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈసీ మరో అవకాశం ఇచ్చింది. ఈ నెల 1వ తేదీ నాటికి ఫారం-12 సమర్పించని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఈ నెల 7, 8 తేదీల్లో సైతం ఫారం-12 ఇవ్వవచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచించింది. మంగళ, బుధవారాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఫెలిసిటేషన్ కేంద్రాల్లో ఫారం-12 స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది.

వైసీపీ కుట్రలు

గుంతకల్లు, మే 5: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఆదివారం ఆలస్యమైంది. అధికారులు తొమ్మిది గంటలకు రాకపోవడంతో ఓటర్లు వేచిచూశారు. ఆ తర్వాత సిబ్బంది వచ్చినా.. మరో అరగంట తరువాత పోలింగ్ ప్రారంభమైంది. ఇక్కడ తిష్ట వేసిన వైసీపీ వర్గీయులు.. ఓటర్లను తప్పుదోవ పట్టించారు. అక్కడున్న వైసీపీ వర్గీయుడిని ఉద్యోగిగా పొరబడిన ఓ మహిళా ఉద్యోగి.. ఓటు ఐడీ అడిగారు. అతను తప్పు నంబరు ఇవ్వడంతో ఆమె పేరు ఓటరు జాబితా సీరియల్‌లో కనిపించలేదు. దీంతో సిబ్బంది ఓటు లేదని చెప్పారు. ఆ తరువాత విషయం తెలుసుకున్న ఆమె.. తప్పుదోవ పట్టిస్తున్న వ్యక్తికోసం వెతికారు. అతడు అక్కడి నుంచి జారుకోవడంతో టీడీపీ నాయకులు ఆర్వో దృష్టికి తీసుకు వెళ్లారు. రెండు రోజులుగా ఇలా పలువురిని తప్పుదారి పట్టించి, ఓటు వెయ్యకుండా చేశారని సమాచారం. ఎనిమిది మంది ఉపాధ్యాయుల పేర్లు ఓటరు జాబితాలో కనిపించకపోవడంతో టీడీపీ చీఫ్ ఎలెక్షన్ ఏజెంట్ బీఎస్ కృష్ణారెడ్డి వారిని ఆర్డీవో కార్యాలయం వద్దకు తీసుకెళ్లి.. ఆర్వో శ్రీనివాస రెడ్డికి ఫిర్యాదు చేయించారు. అక్కడ పేర్లను గుర్తించి, తర్వాత ఓట్లు వేయించారు. సాయంత్రం వరకూ మొత్తం 607 ఓట్లు పోలయ్యాయి.



ఓటు వేయడానికి డ్వామా కార్యాలయంలో క్యూలో కూర్చున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు



డ్వామా కార్యాలయం వద్ద ఓటర్ల జాబితా ఇవ్వకపోవడంతో ఆందోళన చేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు



జాబితాలో ఓటు ఉందో.. లేదో.. చూసుకుంటున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

'వీర' విధేయుడి బదిలీ

టీడీపీ, సీపీఐ నేతల ఫిర్యాదు
డీఎస్పీపై చర్యలు తీసుకున్న ఈసీ



అనంతపురం క్రైం, మే 5: వైసీపీ వీరవిధేయుడిగా గుర్తింపు పొందిన అనంతపురం డీఎస్పీ వీరరాఘవరెడ్డిపై బదిలీ వేటు పడింది. కిందిస్థాయి అధికారికి తక్షణమే బాధ్యతలు అప్పగించి, పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేసుకోవాలని డీజీపీ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం రూరల్ మండలం రామక్రిష్ణ కాలనీలో వైసీపీ ఎంపీటీసీ భర్త నగేష్‌పై జరిగిన దాడి ఘటనలో సంబంధం లేనివారిని కేసులో ఇరికించారని డీఎస్పీపై ఆరోపణలు వచ్చాయి. ఇటీవలే వైసీపీ నుంచి టీడీపీలో చేరిన జయరాంనాయుడు, ఆయన భార్య హరిత తదితరులను కేసులో చేర్చారు. ఓటర్లను భయపెట్టి, ప్రలోభాలకు పాల్పడేందుకు వైసీపీ వారు ఈ ఎత్తుగడ వేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ విషయంపై టీడీపీ, సీపీఐ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచనలు, ఆదేశాల మేరకే డీఎస్పీ వీరరాఘవరెడ్డి ఇలా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణం స్పందించిన ఎన్నికల కమిషన్.. డీఎస్పీపై వేటు వేసింది.

మొదటి నుంచి అంతే..

డీఎస్పీ వీరరాఘవరెడ్డి తీరు మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉంది. ఎమ్మెల్యే అనంతకు ఆయన అనుకూలంగా వ్యవహరిస్తూ వచ్చారు. 2019 అక్టోబరులో డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. మూడు రాజధానులకు వ్యతిరేకంగా అమరావతి-ఒకే రాజధాని నినాదంతో టీడీపీ నేతలు చేస్తున్న ఆందోళనను నీరు గార్చేందుకు ఆయన ప్రయత్నించారు. ఈ క్రమంలో టీడీపీ నేతలతో పాటు ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ప్రతినిధులపట్ల దురుసుగా ప్రవర్తించారు. 2021లో జరిగిన నగరపాలిక ఎన్నికల్లో వైసీపీకి ఏకపక్షంగా పనిచేశారు. టీడీపీ నాయకులకు లేనిపోని భయాలు సృష్టించారు. కేసులు పెడతామని, అవసరమైతే రౌడీషీట్లు తెరుస్తామని బెదిరించారు. ఎమ్మెల్యే అనంత ఎవరిపై కేసు పెట్టమంటే వారిపై కేసు పెట్టడం, బైండోవర్ చేయించడం వంటివి జరిగిపోయాయి. ఎస్ఎస్‌బీఎన్‌ను ప్రైవేటుపరం చేయకూడదని విద్యార్థులు ఆందోళన చేసిన సందర్భంలోనూ ఆయన తీవ్ర వివాదంలో ఇరుక్కున్నారు. డిగ్రీ విద్యార్థిపై జరిగిన దాడిని సైతం వైసీపీకి అనుకూలంగా మార్చారు. జగన్‌ను విమర్శించారనే నెపంతో అనంతపురంలో తెలుగు మహిళల ఇళ్లలో సోదాలు చేశారు. పడక గదుల్లో సైతం తనిఖీలు చేశారు. మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం మరింత వివాదాస్పదమైంది. అప్పటి ఎస్పీ ఫక్కీరప్పతో డీఎస్పీకి విభేదాలుండేవి. అప్పట్లో మూడేళ్ల పాటు పనిచేసిన వీరరాఘవరెడ్డి, వైసీపీ కోసమే పనిచేశారన్న విమర్శలు ఎదుర్కొన్నారు. 2022లో ఇక్కడి నుంచి బదిలీ చేశారు. ఆ తర్వాత కొంతకాలానికే అనంతపురం విజిలెన్స్ డీఎస్పీగా వచ్చారు. ఆరు నెలలకే మార్కాపురం బదిలీ అయ్యారు. అక్కడ ఏడాది పాటు పనిచేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో అనంతపురం డీఎస్పీగా వచ్చారు.

పోస్టల్ బ్యాలెట్‌లో పోలైన ఓట్లు 7,588

కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం టౌన్, మే 5: జిల్లాలో ఇప్పటి వరకు 7,588 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నట్లు కలెక్టరు డాక్టర్ వినోద్‌కుమార్ ఆదివారం వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 26,150 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈనెల 3 నుంచి జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ చేపడుతున్నామన్నారు. తొలి రెండు రోజులు శుక్ర, శనివారం కలిపి జిల్లా వ్యాప్తంగా 4,521 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. మూడో రోజు ఆదివారం అత్యధికంగా జిల్లా వ్యాప్తంగా ఎనిమిది నియోజకవర్గాల్లో కలిపి సాయంత్రం 4-30 గంటల వరకు 3,067 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులు ఓటు వేశారని కలెక్టర్ వెల్లడించారు. ఈ లెక్కన ఈ మూడు రోజులు రాయదుర్గం నియోజకవర్గంలో 1877 మందికి గాను 480 మంది, ఉరవకొండలో 2,124 కి గాను 647 మంది, గుంతకల్లులో 3,032 కి 988 మంది, తాడిపత్రిలో 2388 మందికి 927 మంది, శింగనమలలో 1810 మందికి 563 మంది, అనంతపురంఅర్బన్‌లో 6,594 మందికి 1846 మంది, కళ్యాణదుర్గంలో 2,566 మందికి 694మంది, రాప్తాడు నియోజకవర్గంలో 3,528 మందికి గాను 1191 మంది ఇప్పటి వరకు పోస్టల్‌బ్యాలెట్ ఓట్లు వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.



పోస్టల్‌కు బదులు హోమ్ ఓటింగ్ కవర్లు

రాప్తాడు, మే 5: రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పంగల్ రోడ్డు సమీపంలోని టీటీడీసీ కార్యాలయంలో ఈనెల 3వ తేదీ నుంచి కొనసాగుతోంది. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ 651 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకున్నారు. సాయంత్రం వరకూ మొత్తం 1200 మంది పీఓ, ఏపీఓ, ఓపిఓలు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. సాయంత్రం దాదాపు 10 మంది ఓటర్లకు పోస్టల్ ఎనవలప్ కవర్లకు బదులు హోమ్ ఓటింగ్ ఎనవలప్ కవర్లు ఇచ్చారు. పోస్టల్‌కు బదులు హోమ్ ఓటింగ్ ఎనవలప్ కవర్ ఎందుకు ఇచ్చారని, ఆ పది ఓట్లు చెల్లుతాయా అని ఆ ఓటర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై నోడల్ అధికారి పరమేశ్వరరావును వివరణ కోరగా.. పోస్టల్, హోమ్ ఓటింగ్ ఎనవలప్ కవర్లలో ఏ ఎనవలప్ కవర్లు ఉపయోగించినా ఓట్లు చెల్లుతాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.



పింఛన్ వచ్చినా.. బ్యాంకులో కోత


లక్ష్మీదేవి, ఎగువతూపల్లి

నంబులపూలకుంట, మే 5: పింఛన్‌దారుల కష్టాలు రోజుకొకటి వెలుగులోకి వస్తున్నాయి. బ్యాంకు ఖాతాలో జమ అయినా చేతికి తీసుకోలేక వృద్ధులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. చాలామంది లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలు తెరిచి లావాదేవీలు జరపకపోవడంతో జమ అయిన నగదు కోతకు గురైంది. నంబులపూలకుంట మండలంలోని ఎగువతూపల్లికి చెందిన లక్ష్మీదేవికి మే నెలలో ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ రూ.3వేలు బ్యాంకు ఖాతాకు జమ చేసింది. బ్యాంకులో పనిచేసే తమ గ్రామ కోఆర్డినేటర్ వద్దకు వెళ్లి ఆధార్‌కార్డుతో పింఛన్ జమ అయిన విషయం తెలుసుకున్నారు. లక్ష్మీదేవి ఖాతాలో గతంలో రూ.500 ఉండేది. పింఛన్ తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్లగా రూ.1500 మాత్రమే ఖాతాలో ఉన్నట్లు సిబ్బంది చెప్పడంతో ఆమె అవాక్కయింది. దీనిపై బ్యాంకు సిబ్బందిని అడుగగా.. ఖాతా తెరచిన తరువాత లావాదేవీలు తప్పకుండా జరపాలని, లేనిపక్షంలో బ్యాంకు నిబంధనల మేరకు డబ్బులో కోత పడుతుందన్నారు.



జగనన్న అమ్మఒడి

పిల్లల చదువుల బడి



అమ్మకు మోసం..!

ఆంక్షల పేరుతో 'అమ్మఒడి'లో కోతలు
మాట తప్పి..మడమ తిప్పిన జగన్
ఐదో ఏడాది జమకాని నగదు

ధర్మవరం: 'అక్కచెల్లెమ్మలకు అండగా ఉంటా.. మీ ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలుంటే అంతమందికి ఏడాదికి రూ.15వేలు చొప్పున అమ్మఒడి ఇస్తాను.. మీరు వారిని మంచి చదువులు చదివించుకోవచ్చు' అని గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో జగన్ మాట ఇచ్చి అధికారంలోకి రాగానే మడమ తిప్పేశారు. ఇంట్లో ఎంతమంది ఉన్నా ఒక్కరికే అమ్మఒడి ఇస్తూ.. అనేక ఆంక్షలు పెట్టి కోత వేసి అక్క చెల్లెమ్మలను మోసం చేశారు. ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో జగన్ ప్రజలకు ఇచ్చిన హామీలలో అమ్మఒడి పథకం ఒకటి. ఈ పథకాన్ని నవరత్నాలలో చేర్చుతున్నట్టు చాలా గొప్పగా చెప్పారు. ప్రతి ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే వారందరికి ఏడాదికి రూ.15వేలు చొప్పున ఇస్తామన్నారు. హామీ ఇచ్చేటప్పుడు ఈ పథకంలో అర్హుల ఎంపికకు ఎటువంటి నిబంధనలు పెట్టబోతున్నారో? ఎక్కడా చెప్పలేదు. ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోగాని జగన్‌రెడ్డి ఈ పథకంపై మొదటిసారి మాట తప్పి మడమ తిప్పేశారు. ఇంట్లో ఒక విద్యార్థికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. మొదట ఏడాది తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు జమచేశారు. రెండో ఏడాది కరోనా కోటాలో అమ్మఒడికి బ్రేక్ పడింది. మూడో ఏడాది జగనన్న మరోసారి మాట తప్పారు. పాఠశాలల మరుగుదొడ్ల నిర్వహణ పేరుతో రూ.15వేలు నుంచి రూ.14వేలకు కుదించారు. అర్హుల ఎంపికలో అప్పటి వరకు లేని కొత్త నిబంధనలు వచ్చి చేరాయి. నాలుగో ఏడాదిలో దానిని రూ.13వేలకు తగ్గించారు. ఐదో సంవత్సరం రూ.13వేలకు బటన్ నొక్కినా తల్లుల ఖాతాలోకి డబ్బు జమకాలేదు. ఎప్పుడో నెల, రెండు నెలల తరువాత (కొందరికి విడతల వారీగా) ఖాతాలోకి పడింది. సత్యసాయి జిల్లా ఏర్పడిన తరువాత 2022-23 సంవత్సరంలో 1లక్ష 69వేల మంది విద్యార్థులకు అమ్మఒడి వచ్చింది. 2023-24 సంవత్సరంలో 1,60,397 మంది విద్యార్థులకు మాత్రమే తల్లుల ఖాతాలోకి జమచేశారు. మిగిలినవారికి నిబంధనల పేరుతో ప్రభుత్వం ఎగనామం పెట్టింది.

ఎన్ని నిబంధనలో..

రాష్ట్ర ప్రభుత్వం 2020 జనవరిలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. మొదట చెప్పిన ప్రకారం తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివే పిల్లలకు అమ్మఒడి పథకం వర్తిస్తుంది. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు అర్హులు. తల్లి ఆధార్‌కార్డు, విద్యార్థి ఆధార్‌కార్డు ఉండాలి. పాఠశాలలు, కళాశాలల్లో 75 శాతం హాజరుకావాలి. ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉండకూడదు. ముందుగా ఇటువంటి నిబంధనలే ఉన్నాయి. తరువాత విద్యుత్ బిల్లులు 300 యూనిట్లకు మించకూడదని, కారు ఉండకూడదని.. వంటి అనేక నిబంధనలు చేర్చారు. ఫలితంగా ఏటా అమ్మఒడి లబ్ధిదారులు తగ్గిపోతూనే ఉన్నారు. కొత్తగా పాఠశాలల్లో చేరే విద్యార్థులతో పోల్చితే అమ్మఒడి లబ్ధిదారుల సంఖ్య పెరగలేదు. దీంతో అమ్మఒడి పథకంపై తల్లులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

ఒక్కరికే ఇస్తే.. మిగిలిన బిడ్డలూ..?

నాకు ఇద్దరు ఆడబిడ్డలు. వీరిని చదివిస్తున్నా. ఒకరికి మాత్రమే అమ్మఒడి వస్తోంది. నా భర్త బేల్దారి పనులు చేస్తాడు. చాలీచాలని డబ్బుతో పిల్లలను చదివించడం కష్టంగా ఉంది. చంద్రబాబు నాయుడు ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం కింద రూ.15వేల చొప్పున ఇస్తా అంటున్నారు. ఆ పథకంతో నా పిల్లలు చదివించుకుంటా.

- శ్రీదేవి, ధర్మవరం

ఇన్ని షరతులా..? : స్వర్ణలత, ముదిగుబ్బ

ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ అమ్మఒడి పథకం కింద రూ.15వేలు ఇస్తామన్నారు. కానీ ఇంట్లో ఒక్కరికే ఇస్తున్నారు. అది కూడా ఎక్కడా లేని నిబంధనలు పెట్టారు. 75 శాతం విద్యార్థుల హాజరు శాతం ఉండాలంట. 300 యూనిట్లు కరెంటు కాలకూడదంట. రూ.15వేలు అయినా సక్రమంగా ఇచ్చారా? అంటే అదీలేదు. మూడోసారి వేయి, నాలుగోసారి రూ.2వేలు కోత పెట్టారు.

అమ్మఒడి అట్టర్‌ఫ్లాప్ : పెద్దన్న, కొత్తపేట, ధర్మవరం

అమ్మఒడి అట్టర్ ఫ్లాప్ పథకం. కుటుంబం లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి అమ్మఒడి ప థకాన్ని ఇస్తామని ఎన్నికల సమయంలో జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే ఒకరికి మాత్రమే అని మాట మార్చారు. తరువాత కరెంటు బిల్లులు, ఇన్‌కంటాక్స్, భూములు, స్థలాలు, సొంత ఇళ్లు వంటి నిబంధనలు పెట్టారు. మొదటి సంవత్సరం ఒక్కొక్కరికి రూ. 15వేలు, రెండో సంవత్సరం రూ. 14వేలు, తరువాత దానిని రూ.13వేలకు కుదించారు. ఈ ఐదేళ్లలో మాకు మూడు సార్లు మాత్రమే అమ్మఒడి వచ్చింది. మిగిలిన రెండుసార్లు సాకులతో మొండిచెయ్యి చూపారు.


చేనేత మగ్గం

మూలనపడ్డ మగ్గం

సంక్షోభంలో చేనేత పరిశ్రమ
ప్రభుత్వ ఆదరణ కరువు
గిట్టుబాటు లేక కులవృత్తికి దూరమవుతున్న నేతన్న

ఒకప్పుడు మగ్గం నేసి కుటుంబాన్ని పోషించుకున్న చేనేత కార్మికులు నేడు నేత పనికి దూరమైపోతున్నారు. మరమగ్గాలు రావడంతో చేనేత పరిశ్రమ కుదేలైపోయింది. దీనికి తోడు పాలకులు అవలంభిస్తున్న విధానాలతో చేనేత పరిశ్రమ మరింత సంక్షోభంలోకి కూరుకుపోతోంది. ఒకప్పుడు ఉరవకొండలో మూడువేలకు పైగా మగ్గాలు ఉండేవి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మగ్గాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చాలామంది చేనేత కార్మికులు మగ్గాలను మూలనపడేసి చిన్నచిన్న దుకాణాలు, హోటళ్లలో కూలీలుగా మారిపోయారు.

ఉరవకొండ: వ్యవసాయం తర్వాత అతి పెద్ద రంగమైన చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోతోంది. పాలకుల నిర్లక్ష్యం, ప్రభుత్వ విధానాలతో మగ్గం రానురానూ మూలకు చేరుతోంది. మగ్గం పనికి వెన్నెముక లాంటి ఉపవృత్తులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. దీనికి తోడు చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ విధించడంతో గిట్టుబాటు కాక నేతన్నలు అనారోగ్యం, అప్పులు, ఆకలితో అలమటిస్తూ ఇతర వృత్తుల్లోకి పోతున్నారు. ఉరవకొండలో గతంలో మూడువేలకు పైగా మగ్గాలు ఉండేవి. ఈ ఐదేళ్ల వైసీపీ పాలనలో మగ్గాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చేనేతకు ప్రభుత్వ ఆదరణ కరువైంది. రానురానూ పట్టించుకునే నాథుడే కరువయ్యారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో మగ్గాలు మూలనపడ్డాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మరీ దారుణంగా తయారయింది.

సంక్షేమ పథకాలకు చెల్లుచీటీ

- ఐసీఐసీఐ లాంబర్డ్ ఇన్సూరెన్స్ పథకాన్ని పూర్తిగా నిలిపివేశారు. ఈ పథకంలో చేనేత కార్మికుడు రూ100లు చెల్లిస్తే ఏడాది పాటు రూ.15వేలు ఆరోగ్య బీమా వర్తించేది.
- బునకర్ బీమా యోజన పథకంలో రూ.80కే ఇన్సూరెన్స్ కల్పించేవారు. ఈ పథకంలో కుటుంబ యజమాని సాధారణ మరణం చెందితే రూ.60వేలు, ప్రమాదవశాత్తు అయితే రూ.1.5 లక్షలు ఇచ్చేవారు. ఈ పథకం కూడా అమలులో లేదు.
- ఎన్‌హెచ్‌డీసీ పథకంలో చేనేత కార్మికుడికి నూలు కొనుగోలుకు 10 శాతం రాయితీ ఇచ్చేవారు. ఈ పథకం అమలులో లేదు.
- ఎన్‌సీడీసీ (నేషనల్ క్రెడిట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) పథకంలో కార్మికులకు ముద్రా యోజనా రుణాల కింద రూ.50వేలు బ్యాంకు రుణాలు ఇచ్చే పథకాన్ని కూడా నిలిపి వేశారు.
- గతంలో మగ్గం నేసే కార్మికులకు వర్క్‌షెడ్ కోసం రూ.75వేలు ఇచ్చేవారు.

రాయితీలన్నీ కట్

నూలుపై రాయితీ, పావలా వడ్డీ, రిబేట్‌పథకం, మార్కెటింగ్ ప్రోత్సాహక పథకం నిలిపివేశారు. వీటి వల్ల చేనేత కార్మికులకు ఏడాదంతా చేతినిండా పనితో పాటు కూలీ గిట్టుబాటు అయ్యేది. ఒక్కో చేనేత కార్మికుడికి సుమారు రూ.50వేల ఆదాయం పరోక్షంగా సమకూరేది. దీంతో చేనేత కార్మికుడికి శ్రమకు తగ్గ ఫలితం ఉండేది. వైసీపీ వచ్చిన తర్వాత రాయితీలన్నీ ఎత్తి వేసింది. కానీ చేనేతలకు సంక్షేమ పథకాలంటూ గొప్పలు చెప్పుకుంటోందని ఆ వర్గాల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



మగ్గం అమ్మేశా : లక్ష్మీనారాయణ, చేనేత కార్మికుడు

చేనేత పనిలో గిట్టుబాటు కాకపోవడంతో మగ్గం, రాట్నం అమ్మేశా. విధిలేని పరిస్థితుల్లో వేరే పనిలోకి వెళుతున్నా. వేరే పనుల్లో వెళ్లాలంటే బాధగా ఉంది. పెయింటింగ్ షాప్‌లో పనిచేస్తున్నా. చేనేత పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి.

రాయితీలు ఎత్తేశారు



తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేనేతలకు ఆదరణ పథకం కింద యంత్ర పనిముట్లు ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం రాయితీలన్నీ ఎత్తేసింది. సంక్షేమం అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. నేతన్న నేస్తం రూ.24వేలతోనే సరిపెట్టారు. నేసిన చీరలకు గిట్టుబాటు కాక, కులవృత్తిని వదులుకుని షాపుల్లో పనిచేయడానికి వెళ్తున్నాం.

- నాగరాజు, చేనేత కార్మికుడు

భారంగా జీవనం : ప్రమీల, చేనేత కార్మికురాలు



కుటుంబమంతా పనిచేసినా సంపాదన అంతంతమాత్రంగానే వస్తోంది. నేసిన చీరకు కూడా 20 రోజుల తర్వాతే కూలి డబ్బులు ఇస్తారు. కంతులు, గ్రూప్ డబ్బులు కట్టుకోవాలన్నా ఇబ్బందికరంగా ఉంది. కుటుంబపోషణ భారంగా మారింది.

పూర్వ వైభవం తేవాలి




కుటుంబమంతా పనిచేసినా రోజుకు రూ.200 కూడా రావడం లేదు. చేనేతలకు పూర్వ వైభవం వచ్చేలా ప్రభుత్వాలు మార్పులు తీసుకురావాలి. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి చేనేత పరిశ్రమను ఆదుకోవాలి.

- రఘు, చేనేత కార్మికుడు

మూడేళ్లైనా మరమ్మతులేవీ..?

- పట్టించుకోని ప్రభుత్వం


మోపిడి వద్ద దెబ్బతిన్న లింక్ కెనాల్ రెగ్యులేటర్

ఉరవకొండ: మండలంలోని మోపిడి వద్ద పీఏబీఆర్ లింక్ కెనాల్ రెగ్యులేటర్ కూలిపోయి మూడేళ్లయినా వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. రెగ్యులేటర్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో మూడేళ్ల కిందట కూలిపోయింది. జిల్లాకు సాగు, తాగునీటికి వరప్రసాదిని అయిన ఈ కాలువపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. హెచ్చెల్సీ ఆధునికీకరణలో భాగంగా ఈ పనులు చేపట్టాల్సి ఉంది. ఆధునికీకరణ పనులు చేపట్టి పుష్కర కాలం దాటినా నేటికీ ముందుకు సాగలేదు. ఈ కాలువ ద్వారా 500 క్యూసెక్కులకు తరలించేందుకు కూడా ఇబ్బందికరంగా ఉంది. కాలువకు కూడా సిమెంట్ పెచ్చులూడిపోయి అధ్వానంగా ఉంది. లింక్ కాలువ ఆధునికీకరణ కలగా మారింది. మర్మతులకు రూ.60కోట్లతో అధికారులు మూడేళ్ల కిందట ప్రతిపాదించారు. నేటికీ నిధులు మంజూరు కాలేదు. హెడ్‌రెగ్యులేటర్ కూలిపోయి మూడేళ్లవుతున్నా దానికి మర్మతులు చేయకుండా వదిలేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతు సమస్యలను వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందనడానికి ఇదొక నిదర్శనంగా మారింది.


చెల్లాచెదురుగా పడి ఉన్న షెట్టర్లు

బడుగుల కోసం ఆవిర్భవించిందే తెలుగుదేశం

హిందూపురం లోక్‌సభ అభ్యర్థి బీకే పార్థసారథి

హిందూపురం, మే 5 : బడుగు, బలహీనవర్గాల కోసం ఆవిర్భవించిందే తెలుగుదేశం పార్టీ అని హిందూపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థి బీకే పార్థసారథి అన్నారు. ఆదివారం హిందూపురంలోని జేవీఎస్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వాల్మీకుల ఆత్మీయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా బీకే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీనవర్గాల కోసం ఎప్పుడూ పోరాటం చేస్తుందన్నారు. ముఖ్యంగా ఈ జిల్లాలో వాల్మీకులు, కురుబలకే తెలుగుదేశం పార్టీ పెద్దపీట వేసిందన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా వాల్మీకులకు అవకాశం కల్పించింది టీడీపీనే అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలుగా కూడా వాల్మీకులకు అవకాశం కల్పించిందన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ అండగా ఉంటుందన్నారు. హిందూపురం నియోజకవర్గంలో నందమూరి బాలకృష్ణ బీసీలకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి పార్టీ విజయానికి దోహదపడాలన్నారు. వాల్మీకుల సమస్యలపై పార్లమెంట్‌లో పోరాటం చేస్తానని అన్నారు. దేశం, రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం వస్తోందని, వచ్చే ఐదేళ్లలో అంతా మంచే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, అఘాయిత్యాలను దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విలువైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుకు వేసి మెజార్టీ వచ్చేలా కృషిచేయాలన్నారు. తెలుగుదేశం, టీడీపీ, జనసేన, రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్నాయని, వీరికి రాష్ట్ర ప్రజలు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి నందమూరి బాలకృష్ణ, వాల్మీకి సంఘం నాయకులు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి


బాలకృష్ణతో మాట్లాడుతున్న బీకే పార్థసారథి

వైసీపీ పాలనలో కులవృత్తులకు మోసం

- నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు కడదరకుంట నాగరాజు



తెలుగుదేశం పాలనలో కులవృత్తులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కులవృత్తులకు మోసం చేశారు. గత ఎన్నికల సమయంలో సీఎం జగన్ కుల వృత్తిదారులకు న్యాయం చేస్తానని చెప్పి, ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయలేకపోయారు. టీడీపీ పాలనలో నాయీ బ్రాహ్మణులకు అవసరమైన పనిముట్లు అందించారు. పది మంది కలసి గ్రూపుగా ఏర్పడి సబ్సిడీ రుణాలు తీసుకున్నాం. బీసీ కార్పొరేషన్ కింద కులవృత్తులకు సబ్సిడీ పథకాలు వచ్చేవి. వైసీపీ పాలనలో ముఖ్యమంత్రి జగన్ అన్ని పథకాలు ఎత్తివేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. కులవృత్తిదారులకు అండగా నిలబడుతామని ప్రకటించిన చంద్రబాబునాయుడుకు మేము అండగా నిలబడుతాం.

- కూడేరు

మైనార్టీలపై కపట ప్రేమ

పేదపిల్లల పెళ్లిళ్లకు లక్ష ఇస్తానంటూ ఎగనామం
జగన్‌రెడ్డిపై మండిపడుతున్న ముస్లింలు



పుట్టపర్తి రూరల్: పేద ముస్లింల కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దుల్హన్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో పేదముస్లిం మహిళలకు పెళ్లి కానుకగా రూ. 50వేలు పెళ్లి రోజున అందించేవారు. ప్రతిపక్షనేతగా ఉన్న జగన్‌రెడ్డి పేదముస్లిం మహిళలకు ఇచ్చే పెళ్లికానుక రూ. 50వేలు ఏమాత్రం సరిపోవని, తాను అధికారంలోకి వస్తే లక్షరూపాయలు అందిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని ప్రతి ఎన్నికల సభలోనూ ఊదరగొట్టారు. అధికారంలోకి వచ్చాక ఆ పథకం వైపు ఆలోచన కూడా చేయలేదు. దీంతో పేద ముస్లింలు తమ పిల్లల పెళ్లిళ్లకు లక్ష రూపాయలు పెళ్లికానుక ఇస్తానని ఎన్నికల్లో వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చాక పథకాన్ని అటకెక్కించడంపై మండిపడుతున్నారు. పెళ్లికూతురు పదోతరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఈ రాష్ట్రానికి చెందిన అమ్మాయే అయి ఉండాలని.. ఇలా రకరకాల షరతులు విధించి పథకాన్ని అందకుండా చేశారని వాపోతున్నారు. కులం చూడం, మతం చూడం, మాటతప్పం.. మడమతిప్పం అంటూ ఎన్నికల ప్రసంగాల్లో దంచికొట్టిన జగన్‌కు తమకు మొండిచేయి చూపారని మైనార్టీ వర్గాలు మండిపడుతున్నాయి.

చంద్రబాబు ముస్లింలను ఆదుకున్నారు : షంషాద్ బేగం, కదిరి

మాలాంటి పేదలు ఆడబిడ్డలకు పెళ్లిళ్ల చేయడానికి ఎంతో ఇబ్బందులు పడుతుండగా గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దుల్హన్ పథకాన్ని ప్రవేశ పెట్టి ఆదుకున్నారు. పేద ముస్లిం తల్లిదండ్రులకు దుల్హన్ పెళ్లికానుక ఎంతో భరోసానిచ్చేది. జగన్‌రెడ్డి తాను అధికారంలోకి వస్తే లక్ష రూపాయలు ఇస్తానని నమ్మించి ఉన్న పథకాన్ని కూడా రద్దుచేశారు. ఈ ప్రభుత్వాన్ని రద్దుచేసే టైమొచ్చింది.

ఎన్నికల వాగ్దానం నెరవేర్చని జగన్ : రేష్మా, ధర్మవరం

దుల్హన్ పథకం కింద పేద ముస్లింలకు ఇస్తున్న పెళ్లి కానుకను తాను అధికారంలోకి వస్తే రూ.50వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతానని గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి వాగ్దానం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న రూ. 50వేలు పెళ్లికి ఏమాత్రం సరిపోదని చెప్పి మాతో ఓట్లు వేయించుకున్నారు. లక్షరూపాయలు ఇస్తానని చెప్పిన హామీని నిలబెట్టుకోలేకపోయారు.

వైసీపీలో పరిశీలకుల చిచ్చు..!

డబ్బు పంపిణీ కోసం కొత్త సారథులు

తమను సంప్రదించలేదని స్థానిక నాయకుల ఆగ్రహం



యల్లనూరు, మే 5: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీ అధిష్టానం ఏర్పాటు చేసిన పరిశీలకులపై స్థానిక నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత రెండురోజుల నుంచి అబ్జర్వర్లు గ్రామస్థాయి నాయకులను పక్కనబెట్టి గతంలో పనిచేసిన వలంటీర్ల ద్వారా ఓటర్ల స్లిప్పులను తయారు చేయిస్తున్నారు. గ్రామంలో తమ అధిపత్యాన్ని పక్కనబెట్టి ఇటీవల నియమించిన పరిశీలకులు వ్యవహరిస్తున్న తీరుపై గ్రామస్థాయి లీడర్లు మండల స్థాయి నాయకుల దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం. యల్లనూరు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులను ఒక్కొక్కరిని నియమించారు. వీరి ద్వారా డబ్బులు పంపిణీ చేయిస్తారని ప్రచారం జరుగుతోంది. వీరిచేత పంపిణీ జరిగితే గ్రామంలో తమ అధిపత్యం తగ్గుతుందని, రెండువర్గాలు ఉన్నచోట ఒక వర్గానికే ప్రాధాన్యత ఇస్తున్నారని.. ఇలా అయితే తాము పార్టీకి ఓటు వేయాలని అడగలేమని హెచ్చరిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా వైసీపీలో పరిశీలకుల నియామకం చిచ్చురేపుతోంది.

ఇచ్చట ఓట్లు అమ్మబడవు..!



ప్రతి ఎన్నికల్లోనూ అభ్యర్థులు ఓటర్లను కొనేందుకు ధన, వస్తు రూపేణా ప్రలోభ పెడుతుంటారు. హోరాహోరీ పోటీలో తాయిలాల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం గుంతకల్లు నియోజకవర్గంలో పోటీ రసవత్తరంగా మారింది. గుత్తి పట్టణానికి చెందిన ఇస్మాయిల్ అనే పౌరుడు 'ఇచ్చట ఓట్లు అమ్మబడవు' అంటూ తన ఇంటికి స్టిక్కర్ వేశాడు. ఇది మండలంలో చర్చనీయాంశంగా మారింది. ప్రతి పౌరుడు తన ఓటును నిజాయితీగా.. నిఖార్సయిన నాయకుడికే వేసి నైతిక విలువలు కాపాడాలని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

- గుత్తి రూరల్

తాగునీటి కోసం తంటాలు

ట్యాంకర్ వద్ద ఎగబడిన జనం

పాలకులపై పాతర్లపల్లి గ్రామస్థుల ఆగ్రహం

రొద్దం, మే 5 : ఎండలతో సతమతమవుతున్న జనం తాగునీటి కోసం తంటాలు పడాల్సి వస్తోంది. రొద్దం మండలం పాతర్లపల్లిలో శుద్ధజల కేంద్రం మూడేళ్ల క్రితం చెడిపోయింది. అప్పటి నుంచి వైసీపీ ప్రభుత్వం మరమ్మతులు చేయించకపోవడంతో వృథాగా పడి ఉంది. దీంతో తాగునీటి కోసం జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా సర్పంచ్, అధికారులు పట్టించుకోలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్. మరువపల్లిలోని మదర్‌వాటర్‌ప్లాంట్ నుంచి మూడు రోజులకోమారు శుద్ధజల నీరు పాతర్లపల్లికి ట్యాంకు ద్వారా సరఫరా చేస్తుంటారు. వారం రోజులైనా నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళలు వాపోయారు. ఆదివారం శుద్ధజల ట్యాంకు గ్రామంలోకి రాగానే మహిళలు చుట్టుముట్టి తోపులాడుకున్నారు. శుద్ధజల నీటి కేంద్రాన్ని కూడా మరమ్మతులు చేయించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని గ్రామస్థులు మండిపడ్డారు.



తాగునీటి కోసం ట్యాంకర్‌ను చుట్టుముట్టిన గ్రామస్థులు

జన కేతనం 5

ఆంధ్రజ్యోతి

అనంతపురం

శ్రీ సత్యసాయి

సోమవారం 6 మే 2024

అవినీతి ప్రభుత్వాన్ని దించేస్తాం..

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా



పుట్టపర్తి, మే5 (ఆంధ్రజ్యోతి): అవినీతిలో కూరుకుపోయిన వైసీపీ ప్రభుత్వాన్ని దించడానికే కూటమిగా ఏర్పడ్డామని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ధర్మవరంలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం వికసిత్ ఆంధ్ర-వికసిత్ భారత్ ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని, ప్రసంగించారు. జగన్ పాలనలో రాష్ట్రంలో గూండాగిరీ సాగుతోందన్నారు. దానిని అంతం చేస్తామన్నారు. సీఎం జగన్ అవినీతిలో కూరుకుపోయి, అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అధికారం చేపట్టిన వెంటనే రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబుతోనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందన్నారు. మళ్లీ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు అధికారం చేపడితేనే అభివృద్ధి పరుగులు పెడుతుందని అమిత్ షా ఉద్ఘాటించారు.

నీరిస్తా.. పరిశ్రమలు తీసుకొస్తా..

అనంతను ఉద్యాన హబ్‌గా మారుస్తా

రైతును రాజు చేసే బాధ్యత తీసుకుంటా

యువతకు ఉపాధి కల్పిస్తా

ఇతర రాష్ట్రాలు జిల్లా వైపు చూసేలా చేస్తా

ధర్మవరం ప్రజాగళం సభలో చంద్రబాబు

పుట్టపర్తి, మే5 (ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా కాలువ ద్వారా జిల్లాలో ప్రతి ఎకరాకు నీరిస్తాననీ, పరిశ్రమలు తీసుకొస్తానని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఉద్ఘాటించారు. ధర్మవరంలో ఆదివారం నిర్వహించిన ప్రజాగళం వికసిత్ ఆంధ్ర-వికసిత్ భారత్ ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతోపాటు చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కూటమి గెలుపు ఖాయమైపోయిందన్నారు. దేశంలో నరేంద్రమోదీ ప్రధాని అవుతారన్నారు. పోలవరాన్ని పూర్తి చేయకుండా సీఎం జగన్ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేయకుండా గోదావరిలో కలిపేశారన్నారు. రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదనీ, ఒక్క పరిశ్రమ కూడా తేలేదనీ, ఏ ఒక్కరికీ ఉపాధి కల్పించలేదంటూ ధ్వజమెత్తారు. రాయలసీమ ద్రోహి జగన్ అంటూ మండిపడ్డారు. టీడీపీ హయాంలో హెచ్‌ఎన్ఎస్ఎస్ పూర్తి చేసి, గొల్లపల్లి రిజర్వాయర్‌ను నింపడంతోనే అంతర్జాతీయ కియ కార్ల పరిశ్రమ జిల్లాకు వచ్చి, ఏపీకే బ్రాండ్‌గా నిలిచిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో హెచ్ఎన్ఎస్ఎస్‌కు నిధులివ్వకపోగా.. ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా తీసుకురాలేకపోయారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం పూర్తిచేసి, నదుల అనుసంధానం, హంద్రీనీవాను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరిచ్చే తనదన్నారు. 90శాతం సబ్సిడీతో బిందుసేద్యం పరికరాలు అందించి, ఉమ్మడి జిల్లాను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్రం, రాష్ట్రం కలిపి ఏడాదికి రూ.25వేలకుపైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తామన్నారు. రైతులకు అన్నివిధాలా సాయం చేసి, రారాజును చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. జిల్లాకు పరిశ్రమలు తీసుకొచ్చి, యువతకు ఉపాధి కల్పిస్తానన్నారు. ఇతర రాష్ట్రాల వారు జిల్లా వైపు పరుగులు పెట్టేలా చేస్తానని హామీ ఇచ్చారు. చేనేత రంగాన్ని కాపాడేందుకు ప్రోత్సాహకాలిస్తానన్నారు. జీఎస్టీని వెనక్కిచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు, చేతి మగ్గాలకు 200యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. చేనేతలకు ఏటా రూ.24వేలు అందజేస్తామన్నారు. టిడ్కో ఇళ్లు పూర్తిచేసి, లబ్ధిదారులకు ఉచితంగా ఇస్తామని ప్రకటించారు.



ధర్మవరంలో గుడ్‌మార్నింగ్ రెడ్డికి శాశ్వతంగా గుడ్‌నైట్ చెబుదామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గుర్రాల స్వారీ చేస్తూ, భూములన్నీ సర్వే చేసి, మరుసటిరోజు వాటిని కబ్జా చేస్తున్నాడని ఆరోపించారు. ఉప్పలపాడు రీచ్ నుంచి ఇసుకను బెంగళూరుకు తరలించి, రూ.కోట్లు దోచేశారనీ, ఇలాంటి ఎమ్మెల్యే అవసరమా అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

సభలో అభివాదం చేస్తున్న అమిత్‌షా



సభలో అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తున్న చంద్రబాబునాయుడు

షో

ధర్మవరం సభకు పోటెత్తిన జనం

అగ్రనేతల ప్రసంగాలతో ఉత్సాహం

వైసీపీ అరాచకాలపై ధ్వజమెత్తిన నేతలు

చప్పట్లు, కేరింతలతో జనం హర్షం

అగ్రనేతల పర్యటన సాగిందిలా..

ప్రజాగళం సభకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హాజరయ్యారు. అగ్రనేతలు ఇరువురు వేర్వేరుగా హెలీకాప్టర్లలో వచ్చారు. తొలుత అమిత్ షా పోతుకుంట వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు రాగానే.. ఆయనకు బీజేపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సీఎన్‌బీ కల్యాణ మండం ఎదురుగా ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు చంద్రబాబు చేరుకున్నారు. ఆయనకు టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు.

- ధర్మవరం రూరల్



అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న చంద్రబాబు



సభలో అగ్రనాయకుల అభివాదం



చంద్రబాబు, అమిత్‌షా గుసగుసలు



జెండాల రెపరెపలు



చంటిబిడ్డతో...



సెల్‌లో బంధిస్తూ..

బండారు శ్రావణికి వడదెబ్బ



అనంతపురంలోని తన ఇంట్లో చికిత్స పొందుతున్న బండారు శ్రావణి

శింగనమల, మే 5: టీడీపీ కూటమి శింగనమల అభ్యర్థి బండారు శ్రావణిశ్రీకి వడదెబ్బ సోకింది. తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె అనంతపురంలోని తన ఇంటి వద్దనే చికిత్స పొదుంతున్నారు. ఆమె శింగనమల మండలంలో ప్రచారం ముగించుకుని.. శనివారం రాత్రి 10 గంటలకు ఇంటికి చేరుకున్నారు. ఆ తరువాత కార్యకర్తలతో మాట్లాడి.. లిఫ్టులో పైకి వెళుతున్న సమయంలో అపస్మారక స్థితిలోకి వెళ్లారు. కుటుంబ సభ్యులు వెంటనే వైద్యులను పిలిపించి.. చికిత్స చేయించారు. ఈ కారణంగా ఆమె ఆదివారం ప్రచారానికి వెళ్లలేకపోయారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మడకశిర మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆమెను పరామర్శించారు.

వైసీపీకి అధికారుల సలాం..!

టీడీపీకి నిరాకరించిన చోటే వైసీపీకి అనుమతి

అధికారుల పక్షపాత వైఖరిపై అభ్యర్థుల ఆగ్రహం

రాయదుర్గం, మే 5: ఎన్నికల అధికారులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వస్తున్నాయి. టీడీపీ పట్ల ఒక రకంగా, వైసీపీ పట్ల మరో విధంగా వ్యవహరిస్తున్నారు. రాయదుర్గం పట్టణంలో అనుమతులు లేకుండా వైసీపీ సభలు నిర్వహిస్తోంది. ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం సభలు, సమావేశాలు నిర్వహించడానికి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో ఆన్‌లైన్‌లోని సువిధ యాప్ ద్వారా పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. కాగా ఆదివారం పట్టణంలోని ఆత్మకూరు వీధిలో పెద్ద ఎత్తున మహిళలు, మైనార్టీ వర్గాలతో వైసీపీ ఎన్నికల ప్రచార సమావేశాన్ని నిర్వహించింది. దీనిపై అనుమతుల గురించి ప్రశ్నిస్తే అధికారులు నోరు తెరుస్తున్నారు. ఈనెల 3న టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మైనార్టీలతో ఆత్మకూరు వీధిలో ఆత్మీయ సమావేశానికి అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ స్థలంలో సమావేశాలు నిర్వహించకూడదని పోలీసు అధికారులు దరఖాస్తును తిరస్కరించారు. కానీ అదే స్థలంలో ఆదివారం సాయంత్రం మైనార్టీలతో వైసీపీ సమావేశం నిర్వహించింది. టీడీపీకి అనుమతి ఇవ్వని ప్రదేశంలో వైసీపీకి ఎలా ఇచ్చారని వివరణ కోరగా కొందరు పోలీసు అధికారులు అనుమతుతి ఇవ్వలేదని స్పష్టం చేస్తున్నారు. మరికొందరు మాత్రం అనుమతులు ఇచ్చినట్లు చెబుతున్నారు. పోలీసు అధికారులు టీడీపీ పట్ల వివక్ష చూపుతున్నారని స్పష్టంగా తెలుస్తోంది. వైసీపీ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు పాల్పడినా అధికారులు చోద్యం చూస్తున్నారనే చర్చ జోరుగా జరుగుతుంది. దీనిపై ఎన్నికల కమిషన్ విచారించి చర్యలు తీసుకోవాలని పోటీ చేస్తున్న అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.



వైసీపీ నిర్వహించిన సమావేశం

హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయలేదు




పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ప్రారంభించి మూడురోజులైనా ఓటు నమోదు వివరాలను తెలిపే హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయలేదు. కేవలం 30 నుంచి 40 శాతం మించి వినియోగం కాకపోవడం, ఫెసిలిటేషన్ సెంటర్లలో అధికారుల అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. గెజిటెడ్ అధికారి సంతకంతో పాటు సీల్ స్టాంప్ వేయకుండా అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఒక్కో ఓటు నమోదుకు 15 నిమిషాల సమయం తీసుకుంటుంది. ఓటు నమోదు శాతం తక్కువ కావాలనే కోరిక అధికారులలో కనిపిస్తోంది. ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో కలిగిన చైతన్యాన్ని భంగం కలిగించే రీతిలో నడుచుకోవడం భావ్యం కాదు. పోస్టల్ బ్యాలెట్ నమోదును 10వ తేదీ వరకు పొడిగించాల్సిన అవసరం ఉంది. ఓటింగ్ శాతం పెరగాలని కోరుకునే అధికారులు దానికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించకపోవడం సరైన విధానం కాదు.

- కెంచె లక్ష్మీనారాయణ, పెన్షనర్ల సమితి చైర్మన్, రాయదుర్గం

ఇద్దరు గెజిటెడ్ అధికారులను నియమించాలి

పరమేశ్వరప్ప, ఎస్‌టీయూ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు



పోస్టల్ బ్యాలెట్స్ వినియోగించుకోవడానికి ఉద్యోగులు తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్థితి నెలకొంది. గెజిటెడ్ అధికారులను నియమించడంలో నిర్లక్ష్యం వహించారు. దీంతో గంటలకొద్దీ వేచి చూడాల్సి వస్తోంది. ప్రతిబూత్‌లో ఇద్దరు గెజిటెడ్ అధికారులను నియమించాలి. పైగా గెజిటెడ్ అటెస్టేషన్ చేసిన అధికారులు స్టాంప్, సీలు వేయకుండా ఓటు చెల్లకుండా చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే విధానాలు మంచివి కావు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న వారి సంఖ్యను ఏరోజుకారోజు పత్రికా ప్రకటన ద్వారా తెలపాలి.

- రాయదుర్గం

బాబు పర్యటన వేళ.. టీడీపీలోకి భారీగా చేరికలు


టీడీపీలో చేరిన వారితో దగ్గుబాటి ప్రసాద్


ప్రచారంలో పాల్గొన్న దగ్గుబాటి శ్రీ లక్ష్మి

అనంతపురం అర్బన్, మే 5: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అనంత అర్బన్ పర్యటన వేళ.. వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా నాయకులు, కార్యకర్తలు చేరారు. ఆదివారం కూటమి అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ సమక్షంలో 43వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్‌తో పాటు 300 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. వీరికి దగ్గుబాటి ప్రసాద్ పార్టీ కండువాలు వేసి టీడీపీలో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ... పోలింగ్‌కు మరో వారం రోజులే సమయం ఉందని, టీడీపీలో చేరిన వారి ప్రభావం ఏమిటో వైసీపీ నాయకులకు తెలిసే చేయాలన్నారు. అనంత అర్బన్‌లో పార్టీ జెండాను ఎగురవేసేందుకు తమవంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన నాయకులు స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో 43వ డివిజన్‌కు చెందిన శ్రీనివాసులు, ప్రసాద్, కిరణ్‌కుమార్, భార్గవ్, రాధ, తులసి, జ్యోతి, అలివేలమ్మ, బుడ్డప్ప నగర్‌కు చెందిన బజంత్రి నాగరాజు, శ్రీనివాసులు, సురేంద్ర, చంద్ర, విజయ్, మస్తాన్, మల్లేష్, యోగేంద్ర, రమేష్ ఉన్నారు.

టీడీపీకి ఓటు వేస్తే .. భవిష్యత్తుకు వేసినట్లే..

టీడీపీకి ఓటు వేస్తే.. మనందరి భవిష్యత్తు కోసం ఓటు వేసినట్టేనని కూటమి అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ సతీమణి దగ్గుబాటి శ్రీ లక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 40వ డివిజన్ పరిధిలోని ఆజాద్ నగర్, రహమత్ ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతాల్లో ఆమె ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలు అందజేశారు. తన భర్త దగ్గుబాటి ప్రసాద్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధితో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

శ్రావణిశ్రీ త్వరగా కోలుకోవాలని పూజలు


కోటంక శివాలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

గార్లదిన్నె, మే 5: కూటమి శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ వడదెబ్బ తగిలి అస్వస్థతకు గురైంది. ఆమె ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని కోటంక గ్రామంలో టీడీపీ శ్రేణులు ఆదివారం స్థానిక శివాలయం నుంచి గుంటికింద సుబ్రహ్మణ్యేశ్వర స్వామి స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. దేవాలయంలో పూజలు చేసి 108 కొబ్బరియాలు కొట్టారు. ఆమె ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సుబ్బరాయుడు, ఎర్రిస్వామి, రమణప్ప, మాజీ ఎంపీటీసీ శీనప్ప, వరమేష్, ఓబిరెడ్డి, చింతావెంకట్రాముడు, హనుమంతురాయుడు, రమణ, శివశంకర్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

వైసీపీని ఆ పార్టీ వారే ఓడిస్తారు

బుక్కరాయసముద్రం: వైసీపీ పాలకుల ఆరాచకాలు, దౌర్జన్యాలు భరించలేక ఆ పార్టీ వారు టీడీపీలోకి భారీగా వచ్చి చేరుతున్నారని, వైసీపీని ఆ పార్టీ వారే ఓడించబోతున్నారని శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నీలంపల్లి, రేగడికొత్తూరు, బుక్కరాయసముద్రం, చెన్నంపల్లి గ్రామాల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నార్పలలో టీడీపీ నేతలు ఆకుల అంజినేయులు, ఆలం వెంకట నరసా నాయుడు ప్రచారం చేపట్టారు. అలాగే బుక్కరాయసముద్రంలో ఎల్‌బీ కాలనీ, రామిరెడ్డి, జనచైతన్యకాలనీలలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు, అభ్యర్థి సోదరి కిన్నెరశ్రీ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా నాయకులు చేరారు.


బీకేఎస్‌లో రామలింగారెడ్డి, శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రేగడికొత్తూరులో ఆలం, కేశవరెడ్డి ప్రచారం

సాగునీరున్నా.. ఇవ్వలేని దద్దమ్మ ప్రకాష్

పేరూరు డ్యాంకు నీరు తెస్తాం... బంగారు గనులు తెరిపిస్తాం: పరిటాల సునీత


రామగిరి రోడ్డుషో పరిటాల సునీతకు గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు

రామగిరి, మే 5: వర్షానికి పేరూరు ప్రాజెక్టు నిండితే... ఆ వచ్చిన నీరు కూడా రైతులకు ఇవ్వలేని చేతకాని దద్దమ్మ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని మాజీ మంత్రి పరిటాల సునీత మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగిరి, పేరూరు గ్రామాల్లో ఆమె రోడ్డుషో, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ఐదేళ్లల్లో ప్రకాష్‌రెడ్డి ఏమి చేశారో ఆలోచించుకోవాలని ఓటర్లకు సూచించారు. తన సొంత మండలం రామగిరిని, తాను మంత్రిగా ఉన్నప్పుడు కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రామగిరి బంగారు గనులు తెరిపించానని, ఇక్కడ పనులు కూడా కల్పించానని పచ్చి అబద్దాలు చెబుతున్న ప్రకాష్‌రెడ్డికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. రూ. కోటితో పేరూరు డ్యాంకు నీరు తెస్తానని ప్రగల్భాలు పలికిన తోపు... వర్షానికి డ్యాం నిండితే గేట్లు ఎత్తి రైతులకు నీరు ఇవ్వలేకపోయాడని అన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని, పేరూరు డ్యాంకు శాశ్వతంగా నీరు అందించి రైతులను ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో చమన్ సాబ్ సతీమణి రమీజాబేగం పాల్గొన్నారు.

వైసీపీలో ఉండాలో.. లేదో ఆలోచించుకోండి

అనంతపురంరూరల్ : ఎన్నికలకు ఇక వారం రోజులే సమయం ఉందని, వైసీపీలో ఉండాలో లేదో ఆ పార్టీ నాయకులు ఆలోచించుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. ఆదివారం వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగాయి. వెంకటాపురం క్యాంపు కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో రామగిరి మండలం గరిమేకలపల్లి, ఏడుగుర్రాలపల్లి గ్రామాల నుంచి 15 కుటుంబాలు, అనంత పురం క్యాంపు కార్యాలయంలో పరిటాల సిద్ధార్థ సమక్షంలో ఆత్మకూరు మండలం పంపనూరు తండా నుంచి కొన్ని కుటుంబా లు, పరిటాల శ్రీరామ్ సమక్షంలో అనంత పురం రూరల్ మండలం కక్కలపల్లి కాలనీకి చెందిన అంకె చంద్రశేఖర్, కనగానపల్లి మండలం యలక్కుంట్ల, నెమలివరం గ్రామా ల నుంచి 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అలాగే ఆత్మకూరు మండలం మదిగుబ్బ తం డా నుంచి ఐదు కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకుడు నెమలివరం ఈశ్వరయ్య, మదిగుబ్బ మల్లికార్జున రెడ్డి, ఆయా గ్రామాల మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో ప్రచారం

ఆత్మకూరు : మండలంలోని బి యాలేరు, మదిగుబ్బ, సనప, వేపచెర్ల, ఎగువ తండా, దిగువ తండా, రంగంపేట గ్రామాల్లో పరిటాల సునీత సోమవారం ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.


పరిటాల సునీత, శ్రీరాం ఆధ్వర్యంలో టీడీపీలో చేరుతున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు

సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆత్మకూరు మే 5: మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణ, ఆకుపూజ, అర్చన, మహానైవేద్యం, మహామంగళ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణా అధికారి అక్కిరెడ్డి, ప్రధాన అర్చకుడు రాముస్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

హమ్మయ్య ... కనీస సౌకర్యాలు కల్పించారు


ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫ్యాన్లు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురం టౌన్, మే 5: పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సెంటర్లలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు రెండు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉక్కపోత... కనీసం తాగడానికి నీరు లేక అవస్థలు పడ్డారు. దీనిపై ఆంధ్రజ్యోతి కథనాలు ప్రచురించడంతో మూడోరోజు అధికారుల్లో చలనం వచ్చింది. పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, తాగునీరు సౌకర్యాలు కల్పించారు. అలాగే ఓటర్లు అధికంగా వస్తుండడంతో ఆదివారం మరో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు హమ్మయ్య... అంటూ ఊపిరి పీల్చుకున్నారు.

జేఎన్‌టీయూని సందర్శించిన రక్షణ శాఖ సలహాదారు

అనంతపురం సెంట్రల్, మే 5: మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ సైంటిఫిక్ అడ్వైజర్ సతీష్‌రెడ్డి ఆదివారం సాయంత్రం జేఎన్‌టీయూని సందర్శించారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి నగరానికి వచ్చిన ఆయన.. జేఎన్‌టీయూని సందర్శించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ... పూర్వపు విద్యార్థి అయిన సతీష్‌రెడ్డి వర్సిటీకి రావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు విజయకుమార్, సత్యనారాయణ, అరుణకాంతి, కిరణ్మయి, విశాలి, చిత్ర, కళ్యాణిరాధ, భారతి, రామశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

తహసీల్దార్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కేంద్రం

శింగనమల, మే 5: ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడం కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఫెసిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు సహాయ రిటర్నింగ్ అధికారి శోభన్‌బాబు ఆదివారం తెలిపారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు డ్రైవర్లు, కండెక్టర్లు, క్లీనర్లు, వీడియోగ్రాఫర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అలాగే ఈ నెల 8 నుంచి 10 వరకు వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, విద్యుత్ శాఖ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

10లోపు ఆర్డీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం క్లాక్‌టవర్, మే 5: పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి నిర్వహించే ఆర్డీటీ సెట్ ప్రవేశ పరీక్షకు ఈనెల 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ ఎడ్యుకేషన్ డైరెక్టర్ మోహన్‌మురళి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు కులంతో సంబంధం లేకుండా ఆర్డీటీ సెట్ ప్రవేశ పరీక్షకు అర్హులన్నారు. ఆర్డీటీలో స్పాన్సర్ సెండర్ కలిగి విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల్లో చదివినా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 500పైన మార్కులు సాధించిన విద్యార్థులు ఉమ్మడి జిల్లాలో ఉన్న ఆర్డీటీ ఫీల్డ్ ఆఫీసుల్లో పదోతరగతి మార్కుల జాబితా, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కులధ్రువీకరణ పత్రం (ఎస్సీ, ఎస్టీ, బీసీ) మూడు పాస్ ఫొటోలతో దరఖాస్తు అందజేయాలన్నారు. మే 19న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, వివరాలకు 08554-271353, 271354లను సంప్రదించాలని సూచించారు.

అలరించిన రంగప్రవేశం


నృత్యాభినయంతో అలరిస్తున్న చిన్నారులు


నృత్యం చేస్తున్న అక్షయ

అనంతపురం కల్చరల్: శ్రీ నృత్యకళా నిలయం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి శారదా నగర్ లోని శృంగేరి శంకర మఠంలో నిర్వహించిన రంగప్రవేశం వీక్షకులను అలరించింది. ఈ సందర్భంగా చిన్నారులు అక్షయ, ప్రణవి, హాశ్విహ మహాలక్ష్మి, ప్రణవి, కీర్తి వైష్ణవి, సుహీన, పూర్ణిత, నిహాస్వి, నిక్షిప్త, భూమిక, అద్వైత, లాస్యశ్రీ, ఉపాస్యశ్రీ, పద్విక, రూప, వర్షిక, విదిత, శాన్వి, మేఘన, రుహికలు శాస్త్రీయ సంగీతానికి సంప్రదాయ భరత నాట్యంతో అలరించారు. కార్యక్రమంలో నాట్యాచార్యురాలు సంధ్యామూర్తి, శ్రీనిధి రఘు పాల్గొన్నారు.

ప్రత్యేక పోలీస్ పరిశీలకుడిగా దీపక్ మిశ్రా

అనంతపురం టౌన్, మే 5: సాధారణ ఎన్నికల జిల్లా ప్రత్యేక పోలీస్ పరిశీలకుడిగా నియమితులైన దీపక్‌మిశ్రా (విశ్రాంతి ఐపీఎస్) ఆదివారం నగరానికి చేరుకున్నారు. ఆయనను కలెక్టరు వినోద్ కుమార్ మర్యాద పూర్వకంగా ఓ ప్రైవేట్ హోటల్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పరిశీలకుడు దీపక్ మిశ్రా కలెక్టరేట్‌కు వెళ్లి అక్కడ ఇప్పటికే జిల్లాకు చేరుకున్న వివిధ విభాగాల పరిశీలకులు, కలెక్టరు, ఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియ, వివిధ పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికలను బాధ్యతగా తీసుకొని కమిషన్ నిబంధనల మేరకు పగడ్బందీగా నిర్వహణకు కృషి చేయాలని దీపక్ మిశ్రా ఆదేశించారు, కార్యక్రమంలో కేంద్ర పరిశీలకులు మనీష్ సింగ్, అజయ్‌నాథ్, రవికుమార్, విలాస్ వీ పిండే, నితిన్ అగర్వాల్, రాందాస్ టి, కాలే, డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ అమిత్ బర్దర్, జేసీ కేతన్‌గార్గ్, నగరపాలక కమిషనర్ మేఘస్వరూప్, అసిస్టెంట్ కలెక్టరు వినూత్న పాల్గొన్నారు.


దీపక్ మిశ్రాకు స్వాగతం పలుకుతున్న కలెక్టరు

అరాచక పాలనకు చరమగీతం పాడాలి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి



అనంతపురం అర్బన్, మే 5 : వైసీపీ అరాచక పాలనకు అన్ని వర్గాల ప్రజలు చరమగీతం పాడాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. ఆదివారం రాత్రి అనంతపురంలోని సప్తగిరి సర్కిల్‌లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం కోసం అనునిత్యం పాటుపడే నాయకుడు చంద్రబాబుడని అన్నారు. చంద్రబాబు వ్యక్తిత్వానికి.. జగన్ అరాచకానికి జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన రీతిలో జవాబు చెప్పాలని కోరారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఎక్కడ ఇబ్బందులు వచ్చినా పట్టించుకున్న పాపాన పోలేదని, రాజ్ భవన్‌లో కూర్చొని ప్రజలకు జవాబుదారిగా పనిచేయలేదని విమర్శించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఎక్కడ ఇబ్బంది వచ్చినా నేరుగా వెళ్లి సమస్యలు సర్దుమణిదాకా అధికారులను అప్రమత్తం చేసేవారని గుర్తు చేశారు. చంద్రబాబు, జగన్‌కు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, ఈ ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం... చంద్రబాబు సీఎం కావడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు.

అర్థమైందా .. రాజా... !



నా ఓటు - నా బాధ్యత, ఏపీకి చంద్రబాబు డ్రైవర్ చిత్రాలు



టీడీపీ జెండాలతో చిన్నారుల చిందులు

అనంతపురం సెంట్రల్, మే 5: నగరంలోని కేఎస్ఆర్ కళాశాల వద్ద కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఓటు వినియోగంపై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా క్రమబద్ధమైన ఓటర్ల విద్య, ఎన్నికల భాగస్వామ్యం (స్వీప్), 'ఓటు వేద్దాం.. నా ఓటు - నా బాధ్యత' పేరుతో రోడ్డుపై చిత్రాన్ని వేశారు. ఆదివారం టీడీపీ నిర్వహించిన ప్రజాగళం సభకు ' ఏపీకి చంద్రబాబు డ్రైవర్, సూపర్ సిక్స్ పథకాలతో ఫెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ రెండు సన్నివేశాలు ప్రజల చూపును ఆకర్షించాయి. నా బాధ్యతగా ఓటువేస్తే.. డ్రైవర్‌గా చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారనే అర్థం వచ్చేలా ఉంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాతీర్పు ఖాయమైందని.. అందుకు తగ్గట్టు ఈ రెండు చిత్రాలు భలే సింక్ అయ్యాయని నగర వాసులు చర్చించుకున్నారు.

ఉరకలేసిన ఉత్సాహం... : నగరానికి టీడీపీ అధినేత చంద్రబాబు రాకతో సందడి వాతావరణం నెలకొంది. ప్రజాగళం సభా పరిసరాలు ఉత్సాహంతో ఉరకలెత్తింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు కేరింతలతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఇందులో భాగంగా సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన టీడీపీ పాటలకు చిన్నారులు ఉత్సాహంతో జెండాలు చేతబూని నృత్యం చేశారు..

కేంద్ర బలగాల కవాతు

రాప్తాడు, మే 5: సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మండలంలోని బండమీదపల్లి, యర్రగుంట గ్రామాల్లో కేంద్ర రక్షణ బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మునిస్వామి మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు. ప్రజలందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నిరుపేద ఆర్యవైశ్యులకు నిత్యావసరాల పంపిణీ

అనంతపురం కల్చరల్, మే 5 : స్థానిక పాతూరు వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణంలో దాదాపు దాదాపు 300 మంది నిరుపేద ఆర్యవైశ్యులకు ఆదివారం నిత్యావసరాల పంపిణీ చేశారు. ఈనెల 18న వాసవీ జయంతిని పురస్కరించుకుని పాతూరు ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత వాసవీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో దాదాపు 300 ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకులను వితరణ చేశారు. కార్యక్రమంలో భూపాలం ఆదినారాయణ, ఆరవేటి శ్రీధర్, బాలాజి, కృష్ణమూర్తి, సురేంద్ర, చంద్రశేఖర్, ఆనంద్ పాల్గొన్నారు.

60 మందికి ఉచిత ఖత్నా

అనంతపురం కల్చరల్, మే 5 : గఫూర్ సేవా ట్రస్టు సహకారంతో హజరత్-ఏ-ఫాతిమా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఆ ట్రస్టు కార్యాలయంలో 60 మందికి ఉచిత ఖత్నా నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ అబ్దుల్ రజాక్ గఫూర్ మాట్లాడుతూ... గఫూర్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో 45 సంవత్సరాలుగా ఏటా ఉచిత మెడికల్ క్యాంపుల ద్వారా నిరుపేద ముస్లింల కోసం ఉచిత ఖత్నా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు మహమ్మద్ అలీ, ముతవల్లి నూర్ మహమ్మద్, షాహుల్ పాల్గొన్నారు.

పశువుల సంత ఆదాయం రూ.3.44 లక్షలు

అనంతపురంరూరల్, మే 5: అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన పశువుల సంతతో మార్కెట్‌కు రూ.3,44,090 ఆదాయం వచ్చిందని మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి జయలక్ష్మి ఆదివారం తెలిపారు. శనివారం జరిగిన గొర్రెలు, మేకల సంత ద్వారా మార్కెట్‌కు రూ.1,68,590, ఆదివారం జరిగిన ఎనుములు, ఎద్దులు, ఆవుల సంతతో రూ.1,75,500 ఆదాయం వచ్చిందని తెలిపారు.

జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, మే 5: మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో మంగళవారం నుంచి నిర్వహించే జాతీయ బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ద్వారకనాథ్ రెడ్డి, షకీల్, హృదయ సాయిసంజన, సోహనా, జ్యోతిక ఎంపికయ్యారు. ఈ క్రీడాకారులకు జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హబీబుల్లా, నరేంద్రచౌదరి, డీఎస్‌డీఓ షఫీ, కోచ్ వంశీ అభినందించారు.

26న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అనంతపురం ప్రెస్‌క్లబ్, మే 5 : ఉమ్మడి అనంత జిల్లాలో పదో తరగతిలో 550కిపైగా మార్కులు సాధించిన బలిజ విద్యార్థులకు ఈ నెల 26న ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు రాయలసీమ బలిజ మహాసంఘం అధ్యక్షుడు తొండపునాటి శంకరయ్య తెలిపారు. ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అర్హత గల విద్యార్థులు ఆధార్ కార్డు, మార్కుల జాబితా, టీసీ లేక కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు జతచేసి నగరంలోని రాయలసీమ బలిజ మహాసంఘం కార్యాలయానికి పోస్టు ద్వారా కానీ నేరుగా ఈ నెల 24లోపు అందజేయాలన్నారు. వివరాలకు 98664 19693ను సంప్రదించాలన్నారు.

టీడీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

రాప్తాడు, మే 5: టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందడంతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మండల ఇన్‌చార్జి ధర్మవరపు మురళి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాప్తాడు పంచాయతీ పరిధిలోని పంగల్‌రోడ్డు ప్రాంతంలో పర్యటించారు. ఆయనతో పాటు ఆయన సతీమణి ధర్మవరపు ధనలక్ష్మి, మహిళలు ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

అనంతపురంరూరల్, మే 5: రాప్తాడు నియోజకవర్గం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి పరిటాల సునీత, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బీకే పార్థసారథిని గెలిపించాలని టీడీపీ నాయకులు కోరారు. ఆ మేరకు ఆదివారం మండలంలోని పాపంపేట పంచాయతీలో స్థానిక నాయకులు ఈవీఎం నమూనాతో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాడాల నాగభూషణం, రామాంజినేయులు, బాబావలి, పేరంహరి, హరీష్‌రెడ్డి, రామాంజినమ్మ పాల్గొన్నారు.

ఘనంగా నృత్యదినోత్సవం

అనంతపురం కల్చరల్, మే 5 : అంతర్జాతీయ నృత్యదినోత్సవం, భారతీయ నృత్య సంస్థాన్ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం స్థానిక కృష్ణకళామందిర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నటరాజ విగ్రహానికి పూజలు చేయడంతోపాటు నాట్యాచార్యులు ఆల వేణుగోపాల్, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, విశ్వనాథరావును సత్కరించారు. అనంతరం పలువురు చిన్నారులు సంప్రదాయ నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో కూచిపూడి కళాకేంద్రం వ్యవస్థాపకుడు కృష్ణమూర్తిరాజు, సరితా రవీంద్ర, మోహన్‌రావు పాల్గొన్నారు.

కల్తీకి అడ్డుకట్టేదీ..?

- హోటళ్లు, రెస్టారెంట్లలో విచ్చలవిడిగా నాసిరకపు ఆహారాలు
- కాలం చెల్లిన వస్తువులు, నిల్వ ఉంచిన వాటితో వంటలు
- ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బిర్యానీ సెంటర్లలో పరిస్థితి దారుణం
- బార్ అండ్ రెస్టారెంట్లలో మరీ అధ్వానం
- తనిఖీలు నిర్వహిస్తున్నా... ఆగని కల్తీల దందా
- హెచ్చరికలు, నోటీసులతో ప్రయోజనం శూన్యం

అనంతపురం ప్రెస్‌క్లబ్ : వ్యాపారుల అత్యాశ... ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. మార్కెట్లో లభించే ప్రతి తినుబండారాలను నిత్యం పర్యవేక్షించి నాణ్యతలేని వ్యాపారాలను అడ్డుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో కల్తీ వ్యాపారాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోందన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. చిన్నాచితకా హోటళ్లను పక్కనబెడితే... పేరుమోసిన హోటళ్ల నిర్వాహకులే నాసిరకం సరుకులతో ఆహారపదార్థాలను తయారు చేసి... జనాలకు సరఫరా చేస్తున్నారంటే... వారి బరితెగింపు చర్యలు ఏస్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అధికారు ఉదాసీనత... కల్తీ వ్యాపారుల అడ్డగోలుతనం.. ప్రజలను అనారోగ్య పాలు చేస్తున్నాయి. స్థానిక పలు స్టార్ హోటళ్లు, రెస్టారెంట్లలో ఈ నాసిరకం తినుబండారాలతో విచ్చలవిడిగా దోపిడీలకు పాల్పడుతున్నారు. పలు రెస్టారెంట్లు, హోటళ్లలో మాంసంతో తయారు చేసిన ఆహారాలు (బిర్యానీ, కబాబ్ తదితర ఫాస్ట్‌ఫుడ్) వంటకాల్లో మాంసం, గుడ్లు తాజావి వాడటం లేదు. రెండు మూడు రోజుల మాంసాన్ని ఫ్రీజర్లలో స్టోర్ చేసుకోవడం... ఎప్పుడు కావాలంటే అప్పుడు దానిని ఫ్రెష్ ఐటమ్‌గా రెడీ చేస్తుండటం అందరికీ ఎరుకే. మరికొన్ని హోటళ్లల్లో శుభ్రతను ఏ మాత్రం పాటించడం లేదు. అందులో భాగంగానే వంటల్లో కీటకాలు రావడం.. మరికొన్ని ఆహార పదార్థాల్లో బూజు రావడం ఘటనలు చోటు చేసుకొంటున్నాయి. నాసిరకపు ఆహార పదార్థాల వస్తువులను వాడుతూ మరికొందరు వ్యాపారులు కల్తీ వ్యాపారాలకు తెరలేపారు. ఇవేమీ తెలియని ప్రజలు రెస్టారెంట్ల మోజులో పడి తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.



నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌లో పప్పులో వచ్చిన చచ్చిన ఎలుక (ఫైల్)

బార్ అండ్ రెస్టారెంట్ల పరిస్థితేంటీ...?

బార్ అండ్ రెస్టారెంట్లలో తినుబండారాలను పరిశీలిస్తే... వెజ్ నుంచి నాన్ వెజ్ వరకూ ఒక్కో ప్లేటు రూ. 200 వరకూ ఉంది. కానీ నాణ్యత మాత్రం శూన్యమనే. సాధారణంగా బార్ అండ్ రెస్టారెంట్లలో లభించే క్యాప్సికమ్ పకోడా, ఆనియన్ పకోడాలు, వాటిలో వేసే టమోటా, చిల్లీ సాస్‌లు చూడటానికి రంగులురంగులుగా నోరూరించేలా కనిపించినా.. తిన్న తరువాత వాటి అనర్థాలే భరించే వారికే తెలుస్తుంది. వాటిలో వాడే మసాల పొడులు అన్నీ నాసిరకమేనని పలువురు మద్యం ప్రియులు వాపోతున్నారు. ఇక నాన్‌వెజ్‌లలో చికెన్ తందూరీ, చికెన్ మంగోలియా, చికెన్ కబాబ్, చికెన్ 65, చికెన్ ఫ్రై, క్యాషూనట్స్ చికెన్, గ్రీన్ చికెన్, ఎగ్‌బుర్జీ, ఎగ్ ఫ్రై, ఎగ్ మంచూరియా, ఎగ్ రోస్ట్, ఎగ్ కర్రీల వంటకాల గురించి చెప్పనక్కర్లేదు. ఇక బిర్యానీల విషయానికొస్తే కొన్ని బార్ అండ్ రెస్టారెంట్లలో నాసిరకం బియ్యం, బిర్యానీ మసాలు పొడులు వాడుతూ ప్రజల ప్రాణాల మీదకు తెస్తున్నారు.

గతంలో ఘటనలు...

గతంలో జిల్లా కేంద్రంలోని ఓ పేరుమోసిన హోటల్‌లో పప్పులో చచ్చిన ఎలుక ప్రత్యక్షమైంది. అప్పట్లో ఈ ఘటన కలకలం రేపింది. అదే విధంగా శింగనమల కేజీబీవీలో స్నాక్స్ తిన్న దాదాపు 48 మందికిపైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కావడంతో వారిని అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కదిరి డివిజన్‌లోని మిట్టపల్లి బీసీ వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ అయి 30 మంది విద్యార్థులు ఆస్పత్రుల పాలయ్యారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఓ కేజీబీవీ పాఠశాలలో భోజనంలో ఫుడ్ పాయిజన్ అయి 13 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇలా జిల్లాలో ఎన్నో ఘటనలు జరిగినప్పటికీ సంబంధిత శాఖ అధికారుల తనిఖీలలో వేగం లేకపోవడంతో ఎక్కడో ఒక చోట ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి.

సంవత్సరంలో 280 శాంపిల్స్

గత సంవత్సరమంతా తనిఖీలు చేసినా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 280 శాంపిల్సే అధికారులు సేకరించినట్లు చెబుతున్నారు. అధికారిక లెక్కల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 25 వేలకుపైగా హోటళ్లు, రెస్టారెంట్లు ఉన్నట్లు సమాచారం. వీటిలో దాదాపు 5 వేలపైచిలుకు హోటళ్లు, రెస్టారెంట్లకు ఫుడ్ లైసెన్సులు లేనట్లు సమాచారం. అయితే అధికారుల కొరత సమస్యతో తనిఖీలు ఆలస్యమవుతున్నాయని అధికారులు చెబుతున్నప్పటికీ... వేల సంఖ్యలో హోటళ్లు ఉంటే... వందల సంఖ్యలో శాంపిల్స్ సేకరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లాబోరేటరీ లేకపోవడం...: రాష్ట్ర విభజన జరిగి దాదాపు దశాబ్దానికిపైగా అయిపోయింది. అయినా ఆ శాఖ రాష్ట్ర కార్యాలయాన్ని ఇప్పటికీ ఏర్పాటు చేయలేదు. ఇప్పటికీ డివిజనల్ లాబోరేటరీతోనే ఆ శాఖ అధికారులు నెట్టుకొస్తున్నారు. ఈ నేపథ్యంలోనే... జిల్లాలో ఇప్పటి వరకూ జరిగిన ప్రమా దాలకు చెందిన వందల సంఖ్యలో శాంపిల్స్ రిజల్ట్ ఇప్పటికీ తేలలేదు.

తనిఖీలతో రాని స్పందన : జిల్లా ఆహారభద్రతశాఖాధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్తున్నప్పటికీ... ఆ తనిఖీలు కల్తీమాయగాళ్లకు చీమకుట్టినట్లు కూడా లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. నోటీసుల వల్ల ఆయా కల్తీరాయుళ్లకు ఒనగూరేదేమీ లేదన్న వాదనలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో కల్తీరాయుళ్లు అధికారులు వస్తేరానీ... వస్తారు నోటీసులిస్తారు వెళ్తారన్న ధీమాలో ఉన్నారు. అయితే శాఖకు సంబంధించి కేవలం కల్తీలు పసిగట్టడం, నోటీసులు జారీ చేయడం, శాంపిల్స్ అందజేయడం వరకే పరిమితులు ఉండటంతో ఆయా శాఖాధికారులూ ఏమీ చేయలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

సిబ్బంది కొరత ఉంది

జిల్లాలో ఫుడ్ ఇన్స్‌పెక్టర్ల కొరత ఉండటంతో తనిఖీలు కాస్త ఆలస్యమవుతున్నాయి. ఇద్దరు ఇన్స్‌పెక్టర్లతో పాటు నేను తనిఖీలు నిర్వహిస్తున్నాం. విరివిగా తనిఖీలు నిర్వహించి లాబోరేటరికి పంపుతున్నాం. పలు హోటళ్లు, రెస్టారెంట్లకు నోటీసులు జారీ చేస్తున్నాం. శాంపిల్స్ రిజల్స్ రాగానే వాటి తీవ్రతను బట్టి జేసీకి ఫైల్ పార్వర్డ్ చేస్తున్నాం.

- కళ్యాణచక్రవర్తి, జిల్లా ఆహారభద్రతశాఖాధికారి

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble supreme court in W.P.(Civil) No. 536 of 2011 (Public interest foundation & ors.Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **PARITALA SUNITHAMMA W/o PARITALA RAVINDRA (LATE). D.NO.9-96, VENAKATAPURAM (VILLAGE), H/O NASANAKOTA, RAMAGIRI MANDAL, ANANTHAPURAMU DISTRICT.**

Name of Political Party: **TELUGU DESAM PARTY**
(Independent candiates should write "Independent" here)
Name of Election: **LEGISLATIVE ASSEMBLY GENERAL ELECTION**
Name of Constituency : **155 RAPTHADU ASSEMBLY CONSTITUENCY**

I, **PARITALA SUNITHAMMA** (Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents.

(A) Pending Criminal Cases

Sl. NO.	Case No. AND Date	Name of Court	Status of the Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1.	(S.No.1) CRIME NO. 247/2023 Dt.04/10/2023 OF KANAGANAPA LLI POLICE STATION, SRI SATHYASAI DISTRICT.	ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM. CASE IS UNDER INVESTIGATION	U/S. 341,188 R/W 149 IPC THE ALLEGATION IS MYSELF AND 127 OTHERS ON 04.10.2023 AT ABOUT 10.00 AM AT VALMIKI CIRCLE, KANAGANAPALLI VILLAGE FORMED INTO UNLAWFUL ASSEMBLY AND RAISED SLOGANS AGAINST THE CM AND WRONGLY RESTRAINED THE PUBLIC AND PASSES BY.	THE ALLEGATION IS MYSELF AND 127 OTHERS 04.10.2023 AT ABOUT 10.00 AM AT VALMIKI CIRCLE, KANAGANAPALLI VILLAGE FORMED INTO UNLAWFUL ASSEMBLY AND RAISED SLOGANS AGAINST THE CM AND WRONGLY RESTRAINED THE PUBLIC AND PASSERS BY WHO PROCEEDS ON THEIR WORK.
2.	(S.No.2) CRIME NO. 167/2023 DT.27/09/2023 OF ANANTHAPUR AMU II TOWN POLICE STATION, ANANTHAPURAMU.	CC NO. 1077/2023 ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU, PENDING TRAIL	PENDING TRIAL:	ON 27.09.2023 ABOUT 9.00 PM WHEN THE SI OF POLICE ALONG WITH OTHER STAFF AND OFFICERS CONDUCTING BANDOBASTH DUTY AT ABOUT 6.00 PM MYSELF AND TDP LEADERS AND CPI LEADER AND 37 OTHERS WERE PROCEEDING TOWARDS FROM RUDRAMPETA BY-PASS TO ARTS COLLEGE NTR STATUE AND IN SPITE OF INFORMING THAT SECTION OF 30 OF THE POLICE ACT IS IN FORCE THEY PROCEEDED CAUSING INCONVENIENCE TO THE TRAFFIC
3.	(S.No.3) CRIME NO. 164/2023 DT.11/09/2023 OF RAMAGIRI POLICE STATION, SRI SATHYASAI DISTRICT.	ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM	PREVENTIVE ARREST OBTAINED SIGNATURE AND RELEASED ALL THE PERSONS AND THE CASE IS NOT CHARGED	ALLEGATION IS THAT MY SELF AND 14 OTHERS WERE PROCEEDING IN A GROUP ON THE ROAD AT VENKATAPURAM CROSS OF RAMAGIRI MANDAL ON VIEW OF ARREST OF NARA CHANDRABABU NAIDU EVEN INFORMING SECTION 30 POLICE ACT IS IN FORCE THE SI OF POLICE RAMAGIRI ARRESTED ME AND OTHER TO PREVENT US.
4.	(S.No.4) CRIME NO. 227/2023 DT.09/09/2023 OF CHENNEKOTHAPALLI POLICE SATION, SRI SATHYASAI DISTRICT.	JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM	CHARGE SHEET IS FILE ON 11.03.2024 AND NO SUMMONS ARE ISSUED FOR EXPERIENCE	THE ALLEGATION IS THAT IN DISOBEDIENCE OF ORDERS PROMULGATED ON 09-09-2023 MY SELF AND 11 OTHERS AT ABOUT 8.30 AM I HAVE CONDUCTED PROTEST ON NH-44 NEAR NS GATE ON THE VIEW OF ARREST OF SRI NARA CHANDRABABU NAIDU CAUSING INCONVENIENCE
5.	(S.No.5) CRIME NO. 74/2023 DT.18/03/2023 OF ANANTHAPURAMU I-TOWN POLICE STATION, ANANTHAPUR AMU.	CC. NO. 945/2023 DT.19.03.2023 JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU. PENDING TRAIL	CHARGE SHEET FILED AND CASES IS PENDING FOR TRAIL IN CC NO. 945/2023 ON THE FILE OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU	ON 18.03.2023 AT ABOUT 11.00 PM MY SELF AND OTHER 6 TDP LEADERS GATHERED IN FRONT OF JNTU MAIN GATE AND STAGED DHARNA WITH OUT PRIOR PERMISSION AND VIOLATING SECTION 144 CRPC DEMANDING TO GIVE DECLARATION TO B.RAMBHUPAL REDDY WHO CONTESTED AS MLC
6.	(S.No.6) CRIME NO. 224/2022 DT.27/11/2022 OF CHENNEKOTHAPALLI POLICE STATION, SRI SATHYASAI DISTRICT.	JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM	UNDER INVESTIGATION	ON 26.11.2022 AT ABOUT 10.00AM MYSELF AND OTHERS SAT IN FRONT THE CK PALLI POLICE STATION FORMED INTO A GROUP CONDUCTING DHARNA FOR ABOUT ONE AND HALF HOUR AND RAISED SLOGANS AGAINS THE MLA, RAPTHADU CONSTITUENCY AND POLICE CAUSING INCONVINIENCE TO PUBLIC VIOLATED SEC-30 OF POLICE ACT.
7.	(S.No.7) CRIME NO. 97/2022 DT.26/08/2022 OF RAMAGIRI POLICE STATION, SRI SATHYASAI DISTRICT.	ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, DHARMAVARAM	UNDER INVESTIGATION	IT IS ALLEGED THAT ON26/08/2022 AT ABOUT 10.30AM WITHOUT PRIOR PERMISSION MYSELF PARITALA SRIRAM AND OTHERS TDP ACTIVITS GATHERED IN FRONT OF POLICE STATION BY MAKING INAPPROPRIATE COMMENTS AGAINST CM AND MLA OF RAPTADU WHILE THE FIRST INFORMATE M.NAGARAJU SARPANCH OF RAMAGIRI WERE PROCEEDING TO ATTEND RAPTHADU MLA'S PROGRAME. CASE IS UNDER INVESTIGATION
8.	(S.No.8) CRIME NO. 53/2022 DT.23/03/2022 OF RAPTADU POLICE STATION, ANANTHAPUR AMU DISTRICT.	CC NO. 7/2023 JUDGE, SPECIAL COURT FOR TRIAL OF CRIMINAL CASES RELATING TO ELECTED M.PS & M.L.AS., VIJAYAWADA	NO CHARGES ARE FRAMED AND THE MATTER IS PENDING BEFORE THE HON'BLE COURT OF ANDHRA PRADESH IN CRIMINAL PETITION . 7854/2023 AND THE HON'BLE HIGH COURT GRANTED STAY FOR 8 WEEKS FROM 10.10.2023.	THE ALLEGATION ARE THAT ON 23/03/2022 AT ABOUT 11AM THE ASI OF POLICE AND OTHERS WERE ON BANDOBASTH DUTY MYSELF AND 40 OTHERS PROCEEDED TO NH-44 HYDERABAD TO BANGALORE ROAD FROM THE LAND ALLOTTED TO JOCKEY INDUSTRY AND AT TAHSILDAR OFFICE, RAPTADU OBSTRUCTED THE VEHICLES CAUSING INCONVENIENCE OF THE TRAFFIC GIVING SPEECHES ON THE VEHICLE.
9.	(S.No.9) CRIME NO. 193/2013 DT.05/10/2013 ANANTHAPUR AMU I TOWN POLICE POLICE STATION, ANANTHAPURAM.	CC NO.17/2022 JUDGE, SPECIAL COURT FOR TRIAL OF CRIMINAL CASES RELATING TO ELECTED M.PS & M.L.A'S., VIJAYAWADA	CASE IS ACQUITTED.	CASE IS ACQUITTED DATED: 30/01/2024. THE ALLEGATION IS THAT MYSELF AND OTHER 4/10/2013 AT ABOUT 10AM BY PROCEEDING TOWARDS OLD TOWN ANANTAPUR MYSELF AND OTHER PELTED STONE ON THE DEEKSHA SIBIRAM OF MLA GURUNATHA REDDY, STATUE OF YS RAJASEKHAR REDDY AND TORE FLEXIS AT TOWER CLOCK ETC.
10.	(S.No.10) CRIME NO. 520/2010 DT.22/12/2010 OF ANANTHAPUR AMU I TOWN POLICE STATION, ANANTHAPUR AM	JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU	AUCTION DROPPED AGAINST ME AND OTHERS	ON 22.12.2010 AT ABOUT 2.30 PM MYSELF AND 21 OTHER TDP LEADERS AND FOLLOWERS STAGED DHARNA IN FRONT OF COLLECTOR OFFICE DEMANDING TO SANCTION CROP INSURANCE TO ALL THE FARMER FOR FAILURE OF CROPS.
11.	(S.No.11) CRIME NO. 424/2009 DT.18/12/2009 OF ANANTHAPUR AMU I TOWN POLICE STATION, ANANTHAPURAM.	CC NO.294/2010 ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, ANANTHAPURAMU	CASE IS ACQUITTED	IT IS ALLEGED THAT ON 18/12/2009 MY SELF AND OTHER TDP LEADERS STAGED DHARNA INFRONT OF ROOPA MEDICAL STORE, ANANTHAPURAMU DEMANDING SAMAIKYA ANDHRA. MY SELF AND OTHERS SHIFTED TO GOVT HOSPITAL DUE TO FAST UNTO DEATH CASE IS ACQUITTED U/S 258/CRPC DATED 30/08/2011

(B) Details About cases of conviction of criminal offences

S.No	Name of Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
2.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
3.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
4.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
5.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
6.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
7.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
8.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
9.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
10.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE
11.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

* In the Case of Election to Council of States or Election to Legislative Council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/- Smt.**PARITALA SUNITHAMMA**
CANDIDATE OF TELUGU DESAM PARTY, 155 RAPTHADU ASSEMBLY CONSTITUENCY.

ప్రతి బీసీకి రూ.4 వేలు పింఛన్

● కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, మే 5: తెలుగుదేశం అధికారంలోకి రాగానే బీసీ వర్గంలోని 50 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ రూ.4 వేలు పింఛన్ అందిస్తామని కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని సీతారామాంజనేయ కళ్యాణమంటపంలో కుర్ని సమాజం కులస్థులతో ఆదివారం ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మెట్టు గోవిందరెడ్డికి రాజకీయ భిక్ష పెట్టింది తానేనన్నారు. ఏ మాత్రం అవగాహన లేని అసమర్థుడు, దద్దమ్మగా ఉండే అతనికి ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ముఖ్యంగా తెలుగుదేశం గెలిస్తే మహిళలకు రూ.1500 చెల్లిస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు.

కుర్ని సమాజ అధ్యక్షుడు టీడీపీలో చేరిక : వైసీపీకి చెందిన సీనియర్ నాయకుడు కుర్ని సమాజం అధ్యక్షుడు దబ్బడి యోగానంద, మాజీ కౌన్సిలర్ మంజునాథ, పత్రాలు నాగరాజు ఆదివారం టీడీపీలో చేరారు. వీరికి కాలవ శ్రీనివాసులు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

తెలుగుదేశానికి వార్ వన్‌సైడే : తెలుగుదేశం గెలుపునకు రాయదుర్గంలో వార్ వన్‌సైడ్‌గా ఉందని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని 7, 8 వార్డులలో ఆయన ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలను వివరించి తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వైసీపీ ఏమాత్రం శ్రద్ధ చూపలేదని విమర్శించారు. ఏకపక్షంగా వ్యవహరించి వైసీపీ కార్యకర్తలకు దోచి పెట్టేందుకు చూపిన శ్రద్ధ, ప్రజా అవసరాలను తీర్చడానికి చూపలేదన్నారు. చాలా మంది ప్రజలు తీవ్రమైన ఆవేదన, ఆవేశంతో ఉన్నారని అన్నారు.

అంతిమ విజయం టీడీపీదే

కణేకల్లు: ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నాయని, అంతిమ విజయం టీడీపీదేనని కాలవ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని మాల్యం, నాగేపల్లి, తుంబిగనూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మాల్యంలో కళ్లేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఘనత తమదేనన్నారు. 36వ ప్యాకేజీ కింద హంద్రీనీవా నీటిని తెచ్చేందుకు ఎంతగానో కృషి చేశామని, ఆఖరి నిమిషంలో ఎన్నికలు రావడంతో వాటికి బ్రేక్ పడిందన్నారు. ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే హంద్రీనీవానీటిని అందించి సస్యశ్యామలం చేస్తామని భరోసా ఇచ్చారు.

కుటుంబీకుల ప్రచారం

బొమ్మనహాళ్: వైసీపీ నాయకులకు మరోసారి అవకాశం ఇచ్చి అధికారం కట్టబెడితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అమ్మేస్తారని కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ అన్నారు. ఆదివారం దర్గాహోన్నూరు, వన్నళ్లి, హొసళ్లి గ్రామాలలో, కూతురు గౌతమి కణేకల్లు మండలం గెణిగెర, అంబాపురం గ్రామాలలో, తండ్రి కాలవ శ్రీనివాసులు గెలుపునకు ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.



హోటల్‌లో టీ చేస్తూ...



టీడీపీలో చేరిన కుర్ని సమాజ అధ్యక్షుడు, నాయకులు



ప్రజలకు అభివాదం చేస్తున్న అమిలినేని



రోడ్‌షోకు హాజరైన అశేష జనవాహిని

యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

● కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని

కళ్యాణదుర్గం, మే 5: పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హామీ ఇచ్చారు. ఆదివారం కంబదూరు మండల పాళ్లూరు, కొత్తమిద్దెల, గొల్లపల్లి, పాత ఐపార్స్‌పల్లి, కొత్త ఐపార్స్‌పల్లి, గూళ్యం, కత్రపర్తి, కే కొత్తూరు, డీ చెన్నేపల్లిలో సురేంద్ర బాబు రోడ్‌షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో అమిలినేనికి గజమాలలతో సన్మానించి స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ టీడీపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం రోడ్‌షోలో మాట్లాడుతూ గ్రామాల్లో చాలా మందికి ఇళ్లు, ఇంటి స్థలాలు లేవని, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయించి పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. ప్రతి గ్రామంలో సమస్యలు పేరుకుపోయాయని వాటిని అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. ఏ గ్రామంలో చూసినా టీడీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఆ ప్రజాబలంతోనే కళ్యాణదుర్గంలో అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీ పాలనపై ప్రజలు విసుగు చెందారని, ప్రతి గ్రామంలో చంద్రబాబునాయుడి పాలనను కోరుకుంటున్నారన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. ఆ పథకాలే టీడీపీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. వైసీపీని గద్దెదించేందుకు సిద్ధంగా వుండాలన్నారు. సొంత వైసీపీ నాయకులే పార్టీని చీదరించుకునే స్థాయికి వెళ్లిందంటే ఆ పార్టీ ఏస్థాయిలో వుందో అర్థం చేసుకోవచ్చునన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే చంద్రబాబు నాయుడును గెలిపించే దిశగా అడుగులు ముందుకు వేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలోనే బీటీపీ ప్రాజెక్టును పూర్తి చేసి 114 చెరువులకు సాగు, తాగునీరు ఇవ్వడమే మన ప్రధాన లక్ష్యమన్నారు. నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని, ఉపాధి అవకాశాలు లేక బెంగళూరుకు వలసలు వెళుతున్నారన్నారు. వలసలను పూర్తిగా అడ్డుకట్ట వేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఆర్థిక భద్రత, భావి తరాల భవిష్యత్తు బాగుపడాలంటే ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని ప్రజలంతా ఘంటాపదంగా ఎలుగెత్తి చాటుతారన్నారు. రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. 13వ తేదీన సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమి

బ్రహ్మసముద్రం: రాష్ట్ర ప్రయోజనాల కోసమే టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఏర్పడ్డాయని ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు టిపి రామన్న తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాలకు దళితులకు సరైన స్వేచ్ఛ లేదని ప్రభుత్వ అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థులకు ప్రజలు, యువత, నిరుద్యోగులు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక: మండలంలోని మామడూరు గ్రామానికి చెందిన 10వ వార్డు మెంబర్ సోమరాజు అమిలినేని సురేంద్రబాబుకు మద్దతుగా మామడూరు నాయకుల ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



మహిళలతో కలసి ప్రచారం చేస్తున్న సురేంద్రబాబు

ఓటమి భయంతోనే వైసీపీ నాయకుల దాడులు

● టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్



విలేకరులతో మాట్లాడుతున్న కేశవ్

ఉరవకొండ, మే 5: ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు ప్రచారానికి వెళ్తున్న మహిళలు, టీడీపీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండలో ప్రచారానికి వెళ్లిన ముస్లిం మహిళలపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్వో, జేసీ కేతన్‌గార్గ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. దాడికి సంబంధించిన వీడియో ఆధారాలను ఆర్వోకు చూపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ చూడని విధంగా వైసీపీ నాయకులు దాడులకు దిగుతున్నారని మండిపడ్డారు. స్వేచ్ఛాయుత ఎన్నికలకు విరుద్ధంగా నియోజకవర్గంలో సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. ఇలా దాడులకు దిగితే భయపడే ప్రసక్తే లేదన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించనిపక్షంలో కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తామన్నారు. టీడీపీ నాయకులు రహంతుల్లా, సుదర్శన్ పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 30 కుటుంబాల చేరిక



టీడీపీలోకి చేరిన వైసీపీ మాజీ మండల కన్వీనర్, మాజీ సర్పంచు

ఉరవకొండ, మే 5: వజ్రకరూరులో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వైసీపీ నుంచి 30 కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. మండలంలోని కొకుంట్లలో ఎమ్మెల్యే సమక్షంలో మాజీ సర్పంచు హేమలత, మాజీ మండల కన్వీనర్ మన్యం ప్రకాష్, అనిల్, శేఖర్, వార్డు సభ్యురాలు అరుణమ్మ, ఆలయ కమిటీ మెంబర్ సుంకప్ప, మైనార్టీ నాయకులు అబ్రహం, ఇషార్, రామాంజనేయులు, బోయ రామాంజిలకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టీడీపీ ప్రచారకర్తపై వైసీపీ నాయకుడి దాడి

గుంతకల్లు, మే 5: వార్డులో టీడీపీ ప్రచార రథాన్ని పెట్టినందుకు అక్కసుతో వైసీపీ నాయకుడు రమేశ్ నాయుడు తనపై దాడిచేసి, చొక్కా చించి కొట్టాడంటూ టీడీపీ కార్యకర్త సునీల్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు చెందిన ఎల్‌ఈడీ ప్రచారథాన్ని దాని డ్రైవరు సునీల్ దోనిముక్కల రోడ్డు ఏరియాలో ఉంచాడు. తన ఇంటికి సమీపంలో, తన వార్డులో ప్రచారం పెడతావా.. అంటూ 6వ వార్డు కౌన్సిలరు చెన్నమ్మ కుమారుడు రమేశ్ నాయుడు తనపై దాడిచేసి కొట్టాడని సునీల్ స్థానిక రూరల్ పీఎస్‌లో ఫిర్యాదుచేశాడు. తాను దళితుడినని దాడిచేసిన వ్యక్తిపై అట్రాసిటీ కేసును నమోదు చేయాలంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

బెళుగుప్ప, మే 5: సైకిల్ గుర్తుకు ఓటేసి కూటమి అభ్యర్థులైన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోరంపల్లి అంజనేయులు కోరారు. ఆదివారం బెళుగుప్పలో స్థానిక కురుబసంఘం నాయకులతో కలసి ప్రచారం చేశారు. మల్లికార్జున, నాగరాజు, రామాంజనేయులు, ఆగలూరప్ప, శివ, మంజు చిన్న పాల్గొన్నారు.

ఆదరించండి.. అండగా ఉంటా: గుమ్మనూరు



పాత గుంతకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న జయరాం



చర్చిలో జయరాంను సన్మానిస్తున్న క్రైస్తవులు

గుంతకల్లు, మే 5: ఎన్నికల్లో తనను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఐదేళ్లు అండగా ఉంటానని కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం కోరారు. ఆదివారం ఉదయం పాతగుంతకల్లులోని వాల్మీకి సర్కిల్ నుంచి పాదయాత్రగా బయలుదేరిన ఆయన ప్రధాన రహదారిలోని ఇళ్లు, వాణిజ్య సముదాయాలలో ప్రచారం చేశారు. అనంతరం మహబూబాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. జయరాం మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వెంకట రామిరెడ్డి సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను ఎఫ్‌సీఐ నుంచి ప్రైవేటు గోడౌన్‌గా మార్చారని, దానివల్ల ఎందరో హమాలీలకు ఉపాధి లేకుండాపోయిందన్నారు. తాను గెలిచిన తర్వాత సివిల్ సప్లయిస్ గోడౌన్‌ను యథాతథంగా ఎఫ్‌సీఐకి తరలిస్తానన్నారు. కాలువగట్టు ఏరియాలో వంతెన, డ్రెయిన్, రోడ్డు సమస్యలపై దృష్టిసారిస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు బండారు ఆనంద్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోడెల అపర్ణ, నాయకులు పత్తి హిమబిందు, తలారి మస్తానప్ప, తలారి సరోజమ్మ, లక్ష్మీనారాయణ, కోడి శీన, బీ రాము, రామన్న చౌదరి, పూల రమణ పాల్గొన్నారు. సాయంత్రం మార్కెట్, మెయిన్ బజార్‌లో ప్రచారం చేశారు. పట్టణంలోని పలు చర్చిల్లో డన్లప్ బాషా ఆధ్వర్యంలో జయరాం ప్రార్థనలు నిర్వహించారు. మండలంలోని గుర్రబ్బాడులో గుమ్మనూరు శ్రీనివాసులు ప్రచారం చేశారు.

గుత్తి: పట్టణంలో గుమ్మనూరు జయరాంను గెలిపించాలంటూ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం చర్చిల వద్ద ప్రచారం చేశారు. గుత్తి, గుత్తి ఆర్‌ఎస్‌లో చర్చిలలో ప్రార్థనలు చేశారు. టీడీపీ నాయకులు దిల్కా శీనా, న్యాయవాది సోమశేఖర్, కోనంకి కృష్ణ, వెంకటేష్, డాక్టర్ జావిద్, నారాయణస్వామి, కొనకొండ్ల సూరి పాల్గొన్నారు. పట్టణంలోని గుత్తి ఆర్‌ఎస్‌లోని 8వ వార్డులో వైసీపీ నాయకులు 20మంది గుమ్మనూరు నారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలో స్వాగతించారు. అబ్దుల్ వహాబ్, చంద్ర, చిదంబరం రెడ్డి, ఎండీ రియాజ్, తిరుమలయ్య పాల్గొన్నారు.

గుత్తిరూరల్: ఈ ఎన్నికల్లో గుమ్మనూరు జయరాంను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని సోదరుడు నారాయణ అన్నారు. మండలంలోని కొత్తపేట, ఎంగిలిబండ, మామిళ్ళచెరువు గ్రామాలల్లో ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ బర్దివలి, నాయకుడు చిన్నరెడ్డి యాదవ్, దిల్కా శీనా, సర్పంచు భరత్ పాల్గొన్నారు.

పామిడి: తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు భవిష్యత్తు గ్యారెంటీ అని విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షుడు అప్పన్నగారి కుమార్ అన్నారు. పట్టణంలోని 13, 14వ వార్డులు, మండలంలోని దేవరపల్లి, ఓబుళాపురం, సొరకాయలపేట, ఎద్దులపల్లి, రామగిరి గ్రామాల్లో ఆదివారం ప్రచారం చేశారు. టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గుత్తి ఆర్‌ఎస్‌లో సీఎస్‌ఐ చర్చి వద్ద ఓట్లు అభ్యర్థిస్తున్న గుమ్మనూరు నారాయణ

వడదెబ్బతో మృతి

బ్రహ్మసముద్రం, మే 5: మండలంలోని పాల వెంకటాపురంలో ఆదివారం వైసీపీ అభ్యర్థి ప్రచారం చేశారు. రోడ్‌షోలో రంగయ్య ప్రసంగిస్తుండగా అక్కడే ఉన్న దళిత కార్యకర్త హనుమంతప్ప (60) ఒక్కసారిగా కళ్లుతిరిగి కిందపడ్డాడు. పక్కనే వున్న వారు ఆయనను ఇంటికి తీసుకుని వెళ్లి పరిశీలించగా అప్పటికే మృతి చెందాడు. ఎండలు అధికంగా వుండటంతో వడదెబ్బ తగిలి మృతి చెందినట్లు నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

రాయదుర్గంరూరల్, మే 5: మండలంలోని ధర్మపురి అటవీ ప్రాంతంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్బీవంక గ్రామానికి చెందిన ఎంకన్న అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఆర్‌బీవంక గ్రామానికి చెందిన ఎంకన్న ద్విచక్రవాహనంపై టీ వీరాపురం గ్రామం నుంచి శనివారం రాత్రి వస్తుండగా ధర్మపురి ఫారెస్ట్ వద్ద రాయదుర్గం నుంచి కణేకల్లు వైపు వస్తున్న పాలసేకరణ వ్యాన్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి అతనిని రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేయాల్సి ఉంది.

అన్నపై తమ్ముడి దాడి

ఉరవకొండ, మే 5: మండలంలోని అమిద్యాల గ్రామంలో ఆస్తి వివాదం నేపథ్యంలో అన్న రామకృష్ణ, అతని కుమారులపై తమ్ముడు వెంకటనారాయణ ఆదివారం దాడికి పాల్పడ్డాడు. రామకృష్ణ తోటలో పనులు చేసుకుంటుండగా వెంకటనారాయణ, అతని కుమారులు కర్రలతో దాడి చేశారు. దాడిలో రామకృష్ణ, అతని కుమారులు లోకేష్, ధనంజయకు గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో అనంతపురానికి తీసుకెళ్లారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



రామాంజనేయులు(ఫైల్)

గుత్తిరూరల్, మే 5: మండలంలోని శ్రీపురం గ్రామానికి చెందిన రామాంజనేయులు (60) అనే రైతు అప్పుల బాధతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం రాత్రి ఇంటి నుంచి వెళ్లి ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు దొడ్డి వామి వద్దకు వెళ్లి చూశారు. అప్పటికే వామి వద్ద చెట్టుకు వేలాడుతూ కనిపించాడు. పోలీసులు, బంధువులు తెలిపిన మేరకు... రామాంజనేయులుకు 3 ఎకరాల పొలం ఉందని, మరో 9 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడన్నారు. కొన్నేళ్లుగా వేరుశనగ, ఆముదం పంటలు సాగుచేసి తీవ్రంగా నష్టపోయాడన్నారు. ఈ ఏడాది వేరుశనగ పంట సాగు చేయగా, దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలని మదనపడేవాడన్నారు. రూ.5లక్షల వరకు అప్పు చేసినట్లు తెలిపారు. అప్పు తీర్చే మార్గం లేక ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

చికిత్స పొందుతూ రైల్వే ఉద్యోగి మృతి

గుత్తి, మే 5: ఆత్మహత్యకు పాల్పడి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రమేష్ అనే రైల్వే ఉద్యోగి ఆదివారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక రైల్వేలో టీటీఈగా విధులు నిర్వహిస్తున్న రమేష్ ఆర్థిక పరిస్థితులు, కుటుంబ సమస్యలతో, మానసిక వేదనకు గురై ఇంట్లో శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించండి: అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మే 5: సైకిల్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కూటమి అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని నందలపాడు, ఆంజనేయస్వామి మాన్యం, పీర్లమాన్యం, గాంధీనగర్, పోరాటకాలనీ, పాతకోట, టైలర్స్‌కాలనీ, కాల్వగడ్డవీధి ప్రాంతాల్లో ఆదివారం జేసీ అశ్మిత్‌రెడ్డి బహిరంగసభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో తాడిపత్రిలో అభివృద్ధి శూన్యమన్నారు. తాడిపత్రికి పూర్వ వైభవం రావాలంటే టీడీపీకి ఓటువేయాలని అభ్యర్థించారు. పీర్లమాన్యం, ఆంజనేయస్వామిమాన్యం, సన్యాసిమఠం ప్రాంతాలకు సంబంధించి ఇంటిపట్టాల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తాను గెలిచిన వెంటనే సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అండర్‌డ్రైనేజీ నిర్వహణ మునుపటికంటే మెరుగ్గా ఉండేలా చేస్తానన్నారు. సీసీ రోడ్లు లేని కాలనీల్లో తప్పకుండా ఏర్పాటుకు కృషిచేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తొలిసంతకం మెగా డీఎస్సీపై చంద్రబాబునాయుడు చేస్తారన్నారు. తాడిపత్రిలో మూతపడ్డ గ్రానైట్, నల్లబండల పరిశ్రమలను తెరిపించి కూలీలకు జీవనోపాధి కల్పిస్తామని తెలిపారు. అభివృద్ధి కావాలంటే టీడీపీకి ఓటు వేయాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. బహిరంగ సభల్లో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ విజ్జి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రంగనాథరెడ్డి, ఆంజనేయులు, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, ఈశ్వరరెడ్డి, నాగభూషణంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న జేసీ అశ్మిత్‌రెడ్డి

30కుటుంబాలు టీడీపీలో చేరిక: పట్టణంలోని పప్పూరురోడ్డులో ఉన్న దళితవాడకు చెందిన మాజీ కౌన్సిలర్ బాలరాజుతో పాటు 30కుటుంబాలు వైసీపీని వీడి ఆదివారం టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి జేసీ అశ్మిత్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కౌన్సిలర్ విజ్జి, ఆదినారాయణరెడ్డి, కుమార్‌రెడ్డి, చిట్టిబాబు, రాజారెడ్డి పాల్గొన్నారు. అలాగే 7వవార్డుకు చెందిన వైసీపీ కౌన్సిలర్ గౌసియా ఆదివారం టీడీపీ తీర్థం పుచుకున్నారు. గౌసియాతోపాటు ఆమె భర్త హాజీకి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.

అభివృద్ధి చేసేవారికే ఓటు వేయండి

పెద్దవడుగూరు: అభివృద్ధి చేసేవారికే ఓటు వేయాలని కూటమి అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అప్పేచర్ల, కిష్టిపాడు, లక్షుంపల్లి, పెద్దవడుగూరు గ్రామాల్లో ఆదివారం ఆయన పర్యటించారు. మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రచార ఆర్భాటాలు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, పుట్లూరు లక్ష్మికాంత్‌రెడ్డి, గంగరాజుయాదవ్, దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో జేసీపీఆర్